నేటి దినపత్రిక సూర్య
ఆదివారం 31 డిసెంబర్ 2023 పేజీలు 8
పల్నాడు జిల్లా

# బ్లాస్ట్ అయిన గురజాల రాజకీయం..!!

### పదవికి రాజీనామా చేసిన పిడుగురాళ్ల జడ్పిటిసి వెంకట కోటయ్య

### ఎమ్మెల్యే వ్యాఖ్యలతో మనస్థాపం తోనే రాజీనామా - ఎమ్మెల్యే కాసు వ్యాఖ్యలు ఇగో తో కూడినవి : ఎమ్మెల్సీ జంగా

### పదవుల విషయంలో ఎమ్మెల్యే కాసు అజ్ఞానంతో మాట్లాడుతున్నారు







**నేటి దినపత్రిక సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా**

గురజాల రాజకీయం బ్లాస్ట్ అయింది. గత ఆరు మాసాలుగా కొనసాగుతున్న పరోక్ష పోరు ప్రత్యక్ష యుద్ధానికి దారితీసింది. గత 15 రోజులుగా జరుగుతున్న రాజకీయ పరిణామాలు రోజురోజుకీ జఠిలమవుతోంది. గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి మధ్య విషయంలో జరుగుతున్న రగడ తారా స్థాయికి చేరింది. పిడుగురాళ్ల జడ్పిటిసి, ఎమ్మెల్సీ జంగా తనయుడు వెంకట కోటయ్య తన పదవికి రాజీనామా చేశారు. అనేక విధాలుగా జరుగుతున్న పరిణామాల నేపథ్యంలో ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలకు రాజీనామా చేస్తున్నట్లుగా జంగా వెంకట కోటయ్య ప్రకటించారు. సీనియర్ నేతగా, రెండుసార్లు చేసిన ఎమ్మెల్యేగా ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తికి పార్టీ సముచిత గౌరవం ఇస్తుందని ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి అన్నారు. విషయంలో నరసరావుపేట పార్లమెంట్ నియోజకవర్గంలో ఉన్న ఏడుగురు ఎమ్మెల్యేలే కాకుండా, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి గౌరవిస్తారు అన్నారు. అందుకనే కృష్ణమూర్తి మిగతాది 3లో..

# ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలి

ప్రభుత్వ పథకాల అమలు తీరుపై జిల్లా కలెక్టర్ సమీక్ష

పెన్షన్లు రూ.250లు పెంపు

జనవరి 2న జగనన్న ఆరోగ్య సురక్ష 2.0

జనవరి 3 నుంచి 8 వరకు గ్రామాల్లో అవగాహన

జనవరి 19న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ

జనవరి 23 వైఎస్ఆర్ ఆసరా

ఫిబ్రవరి 5న వైఎస్ఆర్ చేయూత

ప్రత్యేక కార్యక్రమం బంగారు తల్లి2



**నరసరావుపేట మేజర్‌న్యూస్:**

ప్రభుత్వ పథకాలు పై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ శివ శంకర్ అన్నారు. శనివారం జనవరి నుంచి అమలు జరగనున్న వివిధ సంక్షేమ పథకాల గురించి జిల్లా రెవెన్యూ డివిజన్ అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, జిల్లా అధికారులు, పలువురు తహశీల్దార్లు, ఎంపీడీవోలు, మండల కో- ఆర్డినేటర్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎంఈఓ లు,మండల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, జిల్లా రెవెన్యూ అధికారి వినాయకం పాల్గొన్నారు. పెన్షన్ ఒకటో తారీకు నుంచి 250 రూపాయలు పెరగనున్న నేపథ్యంలో జనవరి 3 నుంచి 8 వ తారీకు వరకు గ్రామాలు, మండలాలు, జిల్లా స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వైయస్సార్ ఆసరా జనవరి 23 వ తారీఖున ప్రారంభించనున్న నేపథ్యంలో 17 నుంచి ప్రజల్లో అవగాహన, ముందస్తు ఏర్పాట్లు, సక్సెస్ స్టోరీలు, ఫోటోలను వేయించాల న్నారు. వైయస్సార్ చేయూత ఫిబ్రవరి 5న ప్రారంభించిన నేపథ్యంలో జనవరి 27 నుంచే ముందస్తు ఏర్పాట్లు చేయాలన్నారు. కరపత్రాలను ముద్రించి పంపిణీ చేయాలన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం 125 ఎత్తు జనవరి 19న ప్రారంభించనున్న విజయవాడలో ఆవిష్కరణ సందర్భంగా 12 అరకు జిల్లాలోని ప్రతి సచివాల యంలో సామాజిక న్యాయం - అంబేద్కర్ అంశాల గురించి చర్చలు నిర్వహించాలని పేర్కొన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష 2.0 జనవరి రెండవ తారీకు నుంచి ప్రారంభించనున్న నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లో మంగళవారం, బుధవారం, పట్టణ ప్రాంతాల్లో గురువారం, శుక్రవారం ప్రత్యేక క్యాంపులు నిర్వహించాలన్నారు. ఆడుదాం ఆంధ్రా" కార్యక్రమానికి సంబంధించి డాష్ బోర్డులో వివరాలు నమోదు మిగతాది 3లో..



### న్యూఇయర్ సందర్భంగా...

# నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు:డిఎస్‌పి

**సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్:**

న్యూఇయర్ సందర్భంగా నిబంధనలు అతిక్రమిస్తే చట్ట పరమైన చర్యలు తప్పవని సత్తెనపల్లి డి.ఎస్.పి బి.ఆదినారాయణ హెచ్చరించారు. శనివారం తన కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలందరికీ పోలీస్ శాఖ తరపున 2024 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. డిసెంబర్ 31తేది అర్ధరాత్రి ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నాం. ప్రతి ఒక్కరూ పోలీస్ నిబంధనలకు లోబడి నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలని మిగతాది 3లో..

## తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఆకస్మిక మృతి



పెదకూరపాడు, మేజర్‌న్యూస్: పెదకూరపాడు మండల తెలుగుదేశం పార్టీ కీలక నేత, వ్యూహకర్త మాజీ జెడ్పిటిసి నాదేండ్ల అప్పారావు సోదరుడు నాదెండ్ల కోటేశ్వరరావు(90) శని వారం ఉదయం తీవ్ర అస్వస్థకు గురై గుంటూ రులోని శ్రీనివాస కాలనీ లో కుమార్తె రత్న కుమారి ఇంట్లో మృతి చెందారు... మృతదేహాన్ని పెదకూరపాడు ఆయన స్వగ్రామా నికి తరలించారు.... తెలుగుదేశం పార్టీ అభిమానిగా, నందమూరి తారక నంద మూరి తారక రామారావు స్ఫూర్తితో, తెలుగుదేశం పార్టీలో స్థానిక, అసెం బ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో కీలక పాత్ర పోషించారు. పార్టీ గెలుపు కోసం అభ్యర్థులకు అండగా ఉండి, అందరికీ తల్లో నాలుకలా తన రాజకీయ ప్రస్థానాన్ని సాగించారు. ఆయన అకాల మృతి ఆయన అభి మానులకు తెదేపా కుటుంబ సభ్యులకు తీవ్ర విచారకరం. 31న (ఆది వారం) ఉదయం 8గంటలకు తన స్వగృహం సాయిబాబా గుడి సమీపం నుండి అంతిమయాత్ర ప్రారంభమవుతుందని కుటుంబ సభ్యులు తెలిపారు.

## "బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ"



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: సత్తెనపల్లి రూరల్ మండలం తెలు గుదేశం పార్టీ క్లస్టర్– 3కి సంబంధించిన యూనిట్ ఇన్చార్జులు, బూత్ ఇన్చార్జిల, కుటుంబ సాధికారిక సారధులు సమావేశంలో "బాబు షూరిటీ – భవిష్యత్తు గ్యారెంటీ" కార్యక్రమం, "మేనిఫెస్టో"లోని అంశాలను ప్రజల కు తెలియజేయాలని పార్టీ నాయకులకుమాజీ మంత్రివర్యులు తెలుగుదేశం పార్టీ సత్తెనపల్లి నియోజకవర్గ ఇన్చార్జి కన్నా లక్ష్మీనారాయణ దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు వసంత సత్యనారాయణ,రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి భీమినేని వందనాదేవి, మండల పార్టీ అధ్యక్షులు ఆళ్ల అమరేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పదోతరగతి విద్యార్థులకు అల్పాహారం ఏర్పాటు హర్షణీయం



పెదకూరపాడు, మేజర్‌న్యూస్: పెదకూరపాడు మండల పరిధిలోని 75త్యాల్లూరు జడ్ పి హైస్కూల్లో పదవతరగతి విద్యార్థులకు ఎన్నారై గుత్తికొండ గురవారెడ్డి సహకారంతో అల్పాహారం పంపిణీ చేస్తున్నట్లు హెచ్ ఎం అన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డి,,పిసి చైర్మన్ గుత్తికొండ శ్రీనివాసరెడ్డి తెలిపారు.మార్చి 18 వతేది నుండి 30 వతేది వరకు జరుగనున్న 10వ తరగతి పబ్లిక్ పరీక్షల దృష్ట్యా,, ముందస్తుగా రెమిడియల్ క్లాసులు సాయంత్రం 4 గంటల నుండి 6 గంటలవరకు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. 108 మంది విద్యార్థులకు ప్రతిరోజు సాయంత్రం పండ్లు,, గుగ్గిళ్ళ,, పప్పు ఉండలు,,పులిహొర,,పుదీనా రైస్,,టమాటా బాత్ వంటి పౌష్టికాహారం అందిస్తున్నట్లు తెలిపారు.డిసెంబర్ 5 వతేది నుండి మార్చి 30 వతేది పరీక్షలు పూర్తయ్యేవరకు పౌష్టికాహారం అందించనున్నట్లు తెలిపారు. పౌష్టికాహారం అందిస్తున్న ఎన్నారై గురవారెడ్డికి పాఠశాల ఉపాధ్యాయులు,,పేరెంట్స్ కమిటీ ధన్యవాదాలు తెలిపారు.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవన్న సిఐ ఆంజనేయులు



పిడుగురాళ్ల రూరల్, మేజర్‌న్యూస్: నూతన సంవత్సర వేడుకల గురించి సీఐ ఆంజనేయులు మాట్లాడుతూ పట్టణంలోని ప్రధాన రహదారి మార్గాల్లో అతిగా మద్యం సేవించి వాహనాలు నడపడం,మైనర్లకు వా హనాలు ఇచ్చి వీధుల్లోకి పంపించడం చట్టరీత్యా తీవ్ర మైన నేరంగా పరిగణిస్తామని,వారి తల్లిదండ్రు లకు కౌన్సిలింగ్ నిర్వహించడంతో పాటు చట్టపరమైన చర్య లు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రజలకు ఇబ్బంది కలిగించేలా బహి రంగ ప్రదేశాల్లో న్యూఇయర్ వేడుకలు నిర్వహించడం,కేక్ లు కట్ చేసినా చర్యలు తప్పవన్నారు.శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ఎటువంటి చర్యలను ఉపేక్షించేది లేదన్నారు.కొత్త సంవత్సరంలో అర్ధరాత్రి ఒంటిగంట తర్వాత ఎవరు బహిరంగ ప్రదేశాలలో కనపడినా పోలీస్ వారు తీసుకునే చర్యలకు బాధ్యులు కాగలరని సీఐ ఆంజనేయులు తెలియ జేశారు.సిఐ ఆంజనేయులు, ఎస్సైలు రబ్బాని, కోటయ్య, కృష్ణారావు పాల్గొన్నారు.

# క్యాన్సర్ బాధితుడికి మాజీ ఎమ్మెల్యే శ్రీధర్ తోడ్పాటు



పెదకూరపాడు, మేజర్‌న్యూస్: క్యాన్సర్ వ్యాధితో పోరాడుతున్న పెదకూరపాడు గ్రామస్తుడు గోగుల పాటి పాపారావు కుమారుడు కన్నయ్యకు మాజీ ఎమ్మెల్యే, పెదకూరపాడు నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్, డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ బాసటగా నిలిచారు.చికిత్స పొందుతున్న కన్నయ్యకు వైద్య సేవల నిమిత్తం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి అర్తిమళ్ల రమేష్ సూచనతో రూ 25000లను పెదకూరపాడు మాజీ శాసనసభ్యులు కొమ్మలపాటి శ్రీధర్ ఆర్థిక సహాయం సమకూర్చారు. అర్తిమళ్ల రమేష్ మిత్రమండలి అర్తిమల్ల రమేష్ (10000), గుడిపూడి చిన్నరాజు(10000), అంద్ర ప్రసా ద్(5000) రామినేని రాజ(5000), కృష్ణంనేని చిన్న(5000)లు మొత్తం 60 వేల రూపాయలను శనివారం బాధిత కుటుంబ సభ్యులకు నగదును అందజేశారు. ఈ సందర్భంగా అర్తిమల్ల రమేష్ మాట్లాడుతూ పార్టీ పరంగా అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో వారి వెం ట తెదేపా నేతలు బెల్లంకొండ రాంగోపాల్రావు, గల్లా బాబురావు, భాష్యం ఆంజనేయులు, జాగ ర్లమూడి రఘు, వెల్లలచెరువు సురేష్, సూది రెడ్డి నరసింహారావు, నెల్లూరి హనుమయ్య, గుడిపూడి బాబు, గోగులపాటి కామేశ్వరరావు, గోగులపాటి వెంకటేశ్వర్లు, గోగులపాటి పోలేసు, గోగులపాటి గజలయ్య తదితరులు పాల్గొన్నారు.

# సత్తెనపల్లి పట్టణ ఆర్య వైశ్య సంఘం నూతన అధ్యక్షునిగా "మద్ది"



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: సత్తెనపల్లి పట్టణ ఆర్య వైశ్య సంఘం నూతన అధ్యక్షునిగా మద్ది వెంకటేశ్వ రరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పట్టణంలోని మెయిన్ రోడ్డులో ఉన్న వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థాన కళ్యాణ మండపంలో నూతన అధ్యక్షుని ఎన్నిక జరిగింది. సభా అధ్యక్షునిగా తాజా మాజీ అధ్య క్షులు ఆత్మకూరి వెంకట హరేరామ చెంచయ్య వహించారు. సభా నిర్వ హణ గుంటూరు జిల్లా ఆర్య వైశ్య మాజీ అధ్యక్షులు పెరుమాళ్ళ లక్ష్మీ శివ న్నారయాణ చేశారు. ఎన్నికల అధికారులుగా జిల్లా మాజీ అధ్యక్షు లు చందోలు శివ కృష్ణారావు, అధి కార ప్రతినిధి బత్తుల మురళీ, రాష్ట్ర నాయకులు కట్టమూరి అప్పారావు, జిల్లా నాయకులు పోతుగంటి నరసిం హారావు లు వ్యవహరించారు. ముఖ్య అతిథిగా సత్తెనపల్లి ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు చల్లంచర్ల సాంబ శివరావు పాల్గొన్నారు. మద్ది వెంకటే శ్వరరావు ను రాబోయే రెండు సంవ త్సరాలకు గాను సభ్యులు ఏకగ్రీవ ంగా ఎన్నుకున్నారు. వక్తలు మాట్లా డుతూ... సంఘ పటిష్టతకు కృషి చేయాలని, అంతేకాకుండా రాజకీ యాలకు అతీతంగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్ర మంలో చలి వేంద్ర సంఘము అధ్యక్షు లు సింగరి మధుసూదనరావు ,యువ జన సంఘం అధ్యక్షులు కొత్త రామ కృష్ణ, చలివేంద్ర సంఘము సంయుక్త కార్య దర్శి కొత్తూరి విశ్వేశ్వరరావు, కోశా ధికారి కనమర్లపూడి సుబ్బా రావు, మాజీ అధ్యక్షులు కొత్త లక్ష్మ య్య, పోతుగంటి రామ కోటేశ్వర రావు, దివ్వెల శ్రీనివాసరావు, కాపు గంటి రత్తయ్య, రాష్ట్ర నాయకులు దేవతి సుబ్బారావు, దేవతి శివ ప్రసాద్, చలువాది హరీకుమార్, తోమంద్రు సురేష్, రెడ్డి శ్రీను, కాకర్ల రమేష్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు



నరసరావుపేట,మేజర్‌న్యూస్: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికులు సమ్మె చేస్తున్నారు. శనివారం ఈ సమ్మెకు మద్దతుగా తెలుగుదేశం పార్టీ నరసరావుపేట నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు సత్తెనపల్లి రోడ్డులోని గాంధీ బొమ్మ సెంటర్ వద్ద వీధులు ఊడ్చి మద్దతు తెలిపారు. ఈ సంద ర్భంగా డాక్టర్ చదలవాడ మాట్లాడు తూ పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా రాష్ట్ర ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తుం దని అన్నా రు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలం టూ ఆందోళన చేస్తున్న మున్సిపల్ కార్మి కుల పట్ల జగన్ రెడ్డి అణచి వేసేలా వ్యవహరించడం అత్యంత దుర్మార్గ మని ధ్వజమెత్తారు. కరోనా సమ యంలో మున్సిపల్ కార్మికుల్ని వీరులు,శూరులు అంటూ కీర్తించిన జగన్ రెడ్డి ఇప్పుడు వారి హక్కుల పై ఎందుకు దృష్టి పెట్టడం లేదని ప్రశ్నించారు.స్థానిక ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,మున్సిపల్ కమిషనర్ ఉద్యోగుల పట్ల అత్యంత కర్కశంగా వ్యవహరిస్తున్నారంటూ మండి పడ్డా రు.కరోనా సమయంలో ప్రాణలు పణంగా పెట్టి పని చేసిన వారిని పొట్టకొట్టడం దుర్మార్గ మన్నారు. న్యాయమైన సమస్యల పరిష్కారం పై ఎందుకింత చిన్నచూపు అని నిలదీ శారు.మున్సిపల్ కార్మికుల సమ్మెను సైతం అణచివేసేలా ఎమ్మెల్యే గోపి రెడ్డి శ్రీనివాసరెడ్డి,మున్సిపల్ కమిష నర్ ప్రవర్తించడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు.న్యాయం చేయలేని ముఖ్యమంత్రి,ఎమ్మెల్యే,మున్సిపల్ మంత్రి,మున్సిపల్ కమిషనర్ ఆయా పదవుల్లో కొనసాగే అర్హతే లేదని ధ్వజమెత్తారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రాష్ట్ర కార్యనిర్వా హక కార్యదర్శి వేల్పుల సింహాద్రి యాదవ్,జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి కొట్ట కిరణ్,జిల్లా కోశాధికారి గట్టు పల్లి సత్యనారాయణ,రాష్ట్ర మైనార్టీ నాయకులు మన్నన్ షరీఫ్, మీరవా లి,రాష్ట్ర వాణిజ్య విభాగ నాయకులు వనమా శివ,అత్తులూరి సుబ్బారా వు,సంజీవ్ రావు,మా బు,తిరుమల కొండ నరసింహ రావు,కాంద్రతి సాం బయ్య,చింతిరాల బాలు,మొహమ్మద్ రఫీ,కనుమూరి లక్ష్మీ,రాజ్యుల క్ష్మి, విజయలక్ష్మి,వనమా పవన్,కోడూరి రాము,జీపీ కుమార్,పెరికాల రాయ ప్ప,సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలను మోసం చేసిన జగన్ ప్రభుత్వం:మద్దిరాల



పెదకూరపాడు, మేజర్‌న్యూస్: క్రో సూరు బస్టాండ్ సెంటర్ నందు 19 రోజుల నుంచి నిరసన కార్యక్ర మం చేస్తున్న అంగన్వాడీలకు శని వారం తెలుగుదేశం పార్టీ బీసీ విభా గం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్ది రాల గంగాధర్ సంఘీభావాన్ని తెలి యజేశారు. ఈ సందర్భంగా గంగా ధర్ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అంగన్వా డీలకి మాయ మాటలు చెప్పి మోసం చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత వారి యొక్క డిమాండ్స్ ను పూర్తిగా నిర్వీర్యం చేసినటువంటి వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని గంగాధర అన్నారు. మన పక్కనే ఉన్నటువంటి తెలంగాణ రాష్ట్రం కన్నా ఒక వెయ్యి రూపాయలు ఎక్కువే పెంచుతానని చెప్పి అంగన్వాడీ లని మోసం చేశా డు. అని గంగాధర అన్నారు. అంగ న్వాడీలకి కనీస వేతనం 26000 అందించాలి. రిటైర్మెంట్ బెన్ఫిట్ 5 లక్షల పెంచాలి. సర్వీస్‌లో ఉండి చనిపోయినటువంటి అంగనవాడి వర్కర్స్ హెల్పర్స్ కుటుంబాలలో ఒక రికి ఉద్యోగం ఇవ్వాలి. 10 లక్షలు ఇన్సూరెన్స్ బీమాని అమలు చేయాలి. ప్రభుత్వ ఉద్యోగులకి ఏ విధంగా అయితే రిటైర్మెంట్ వయసు అమల జరుగుతుందో అదే విధంగా అంగన్వాడీలకు కూడా 62 సం వత్సరాలు కు పెంచాలి అని గంగా ధర్ డిమాండ్ చేశారు. అంగనవాడి వేతనంతో కూడినటువంటి మెడికల్ లీవ్ అమలు చేయాలి పెండింగ్ లో ఉన్నటువంటి సెంటర్ అద్దెలు ట్రా వెలింగ్ అలవెన్స్ బిల్లులు వెంటనే చెల్లించాలి అని ఇప్పటికైనా ప్రభు త్వం మొండి వైఖరి విడనాడి వెంటనే అంగన్వాడీలకు ఉన్నటు వంటి సమ స్యల్ని పరిష్కరించాలని గంగాధర్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొమ్మినేని సతీష్ మరియు శివ పార్వతి, మెరీనా,పుష్పలత, ఆశా, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# న్యూఇయర్ సందర్భంగా... నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు

(మొదటి పేజీ తరువాయి)

ఆయన సూచించారు. నూతన సంవత్సర వేడుకలు అర్ధరాత్రి 01:00 గంటలోపే ముగించాలి. ఆ తర్వాత ఏవిధమైనటువంటి వేడుకలు అనుమతించబడవని స్పష్టం చేశారు. రహదారులపై (రోడ్లపై) మరియు పబ్లిక్ స్థలాలలో ఎటువంటి వేడుకలు అనుమతించబడవు. ప్రతి ఒక్క ఆలయము, మసీదు, గుడి, మందిరం,చర్చి మొదలగు మత సంబంధమైన ప్రదేశాల వద్ద పోలీసు వారితో ప్రత్యేకమైన బందోబస్తు, గస్తీ నిర్వహించడం జరుగుతుందన్నారు. పెద్ద పెద్ద సౌండ్ బాక్సు ఏర్పాటు చేసుకొని డీజేలు పెట్టడం, ఇతర మతాల వాళ్ళ మనోభావాలు దెబ్బతినే విధంగా పాటలు, ఉపన్యాసాలు పెట్టడం నిషేధం. ప్రజలకు, వన్యప్రాణులకు, చుట్టుపక్కల పరిసరాల వాళ్ళకి ఇబ్బంది కలిగే విధంగా ఫైర్ క్రాకర్స్ కాల్చడం నిషేధం. మద్యం మత్తులో వాహనాలు నడపరాదు. డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహించడం జరుగుతుంది. ఎవరైనా ఈ డ్రైవ్ లో పట్టుబడితే వారిపై కేసు నమోదు చేసి వారి వాహనాన్ని సీజ్ చేయడం జరుగుతుంది. ద్విచక్రవాహనాల సైలెన్సర్ లు తీసేసి, విన్యాసాలు చేస్తూ అధిక శబ్దాలు చేస్తే వాహనాలు సీజ్ చేసి కేసు నమోదు చేస్తాం. అదే విధంగా విచక్షణ రహితంగా, స్పీడ్‌గా బైక్, కార్, ఇతర వాహనాలు నడిపి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తే, అలాంటి వాహనదారులపై పబ్లిక్ న్యూసెన్స్ చట్టం, మోటార్ వెహికల్ చట్టం ప్రకారం చర్యలు



తీసుకోవడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. మద్యం దుకాణాలు, రెస్టారెంట్లు, బార్ లను నిర్ణీత సమయంలో తప్పనిసరిగా మూసివేయాలి. లేకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ముందస్తు చర్యలలో భాగంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో పెట్రోలింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, రోడ్లపై యువత గుంపులు గుంపులుగా తిరుగుతూ/మద్యం త్రాగుతూ..బైక్స్ పై తిరుగుతూ ఇతరులను ఇబ్బంది పెట్టే విధంగా మాట్లాడడం, ముఖ్యంగా మహిళలు/ బాలికలతో అనుచితంగా ప్రవర్తించడం లాంటి చర్యలకు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. స్నేహపూర్వక వాతావరణంలో సన్నిహితులతో, కుటుంబ సభ్యులతో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని ఆయన సూచించారు. తల్లిదండ్రులు నూతన సంవత్సరం సందర్భంగా పిల్లలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. ప్రజా శాంతికి భంగం కలిగించేలా ఎవరైనా ప్రయత్నిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాల్సిందిగా ప్రజల్ని కోరుతున్నాము. నూతన సంవత్సర వేడుకలు ఎవరి జీవితాల్లో, కుటుంబాల్లో విషాదం మిగల్చరాదు అని మా ఆకాంక్ష. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీస్ వారికి ప్రజలందరూ సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. సమావేశంలో సబ్-డివిజన్ పరిధిలోని సీఐలు కే వీరాస్వామి, పి.ప్రభాకర్, ఏవీ బ్రహ్మం, ఎస్ఐ లు సిబ్బంది ఉన్నారు. అనంతరం నగరికల్ ఎస్సై అలా బాలకృష్ణను, సిబ్బందిని ఘనంగా సత్కరించారు.

# జనం గుండెల్లో గూడుకట్టుకున్న జగన్

- అర్హులందరికీ పారదర్శకంగా అందిన సంక్షేమం
- జనవరి నుండి రూ 3 వేల పింఛన్ పంపిణీ
- 3 వ తేదీ నుండి వైయస్సార్ గ్రామీణ ముగ్గుల పోటీలు.
- పోటీలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చిన రాష్ట్ర మంత్రి అంబటి



సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ : గత ప్రభుత్వాల చరిత్రలో ఎన్నడూ లేని విధంగా అర్హులైన ప్రతి ఒక్కరికి పారదర్శక సంక్షేమం అందించి, పేదల గుండెల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గూడు కట్టుకున్నారని రాష్ట్ర జలవనరుల శాఖామాత్యులు అంబటి రాంబాబు స్పష్టం చేశారు. శనివారం నియోజవర్గ కార్యాలయంలో జరిగిన రూరల్ మండలం ప్రజాప్రతినిధులు ,ఇతర ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సమావేశానికి రూరల్ మండల కన్వీనర్ రాయపాటి పురుషోత్తమరావు అధ్యక్షత వహించారు.

**మూడో తేదీ నుంచి గ్రామస్థాయి పోటీలు**

ఈ సందర్భంగా మంత్రి అంబటి మాట్లాడుతూ.. జనవరి 3వ తేదీ నుంచి 6వ తేదీ వరకు గ్రామ, వార్డు స్థాయిలో, జనవరి 7వ తేదీ నుంచి 10వ తేదీ వరకు మండల, మున్సిపాలిటీ స్థాయిలో, జనవరి 12న నియోజకవర్గ స్థాయిలో పెద్దఎత్తున ముగ్గుల పోటీలు నిర్వహించనున్నామన్నారు. 2024 సంక్రాంతి ముగ్గులపోటీల్లో 10వేల మందికి పైగా పాల్గొనే అవకాశం ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో నియోజవర్గ నాయకులు పక్కాల సూరిబాబు పోటీలను విజయవంతం చేయాల్సిన అవసరతాను వివరించారు. రాష్ట్ర రైతు సలహా మండలి సభ్యులు కళ్ళం విజయభాస్కర్ రెడ్డి, కట్టా సాంబయ్య, జెసిఎస్ ఇన్చార్జి బొంతు కోటిరెడ్డి, పల్నాడు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు చిలక జైపాల్, ధూళిపాళ్ల సొసైటీ చైర్మన్ నలబోతు శివన్నారాయణ, పసుమర్తి అప్పారావు, కాల్వ పల్లి కోటిరెడ్డి, సంకటి సాంసంన్ నందిగామ యలమంద తదితరులు ఉన్నారు.

# బ్లాస్ట్ అయిన గురజాల రాజకీయం..!!

(మొదటి పేజీ తరువాయి)

ఇంటిలో మూడు పదవులు ఇవ్వడం జరిగింది అన్నారు. జడ్పిటిసిగా వెంకట కోటి అవకాశం ఇచ్చామని, గామాలపాడు లపాడు సర్పంచ్ గా ఆయన చిన్న కుమారుడు సురేష్ అవకాశం ఇవ్వటం జరిగింది అన్నారు. మొదటి నుంచి పార్టీకి కష్టపడుతున్న ఆయనకు పార్టీ ఎమ్మెల్సీ పదవి ఇచ్చి కూడా గౌరవించిందన్నారు. ఈ విధంగా ఎక్కడ అగౌరవపరిచింది లేదన్నారు. అందరం పార్టీకి పార్టీ కుటుంబ సభ్యులందని టికెట్ ఎవరికి వచ్చినా అందరం కలిసి పని చేస్తామని, ఇక్కడ జంగా కృష్ణమూర్తి ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి అన్న ప్రస్తావన కాదని ఎమ్మెల్యే చెప్పుకొచ్చారు. ఎమ్మెల్యే తనకు తనకు పదవి ఇవ్వటం ఏమిటని, అది రిజర్వేషన్ల ప్రకారంగా దక్కిందని వెంకట కోటయ్య చెప్పుకొచ్చారు. అయినా ఎంపీటీసీ పదవి ఆయన ఇచ్చాడు అని చెప్తున్నాడు కాబట్టి వ్యాఖ్యలకు మనస్తాపం చెంది జడ్పిటిసి పదవికి రాజీనామా చేస్తున్నానని జడ్పీ సీఈవో కు శనివారం రాజీనామా పత్రాన్ని అందజేశారు. దీంతో నియోజకవర్గంలో ఒక్కసారి గా అలజడి రేగింది. ఇది ఇంతటితో ఆగుతుందా... మరి కొన్ని పరిణామాలకు దారితీస్తుందా... అన్న విషయంపై నియోజకవర్గంలో చర్చ సాగుతోంది. ఇదిలా ఉండగా, ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి వ్యాఖ్యలను నిజంగా కృష్ణమూర్తి తప్పు పట్టారు. ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఇగోతో కూడుకొని ఉన్నవి అన్నారు. రిజర్వేషన్ తో కూడిన పదవులు ఆయన ఇవ్వటం ఏమిటి..? ఇవి చాలా అజ్ఞానంతో కూడుకున్న వ్యాఖ్యలుగా పరిగణించారు. పరోక్ష పోరు కాస్త ప్రత్యక్ష యుద్ధంగా మారిన నేపథ్యంలో అనేక రాజకీయ పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. 46% విజయవకాశాలతో ఉన్న వైసిపి రోజురోజుకు దిగజారే అవకాశాలు కనిపిస్తున్నాయని వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. ఇటీవల జరిగిన పరిణామాల నేపథ్యంలో ఎమ్మెల్యే ఎమ్మెల్సీలను కూర్చోబెట్టి మాట్లాడినట్లుగా కూడా సమాచారం అందుతుంది. దీనికి తోడు ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి దాచేపల్లి ఏర్పాటు చేసిన సమావేశం కూడా అర్ధాంతరంగా రద్దు కావడంతో జంగా అన్యాయులకు ఆగ్రహం తెప్పిస్తోంది. ఇది కావాలని కొందరు చేపిస్తున్నారన్న ఆరోపణలు కూడా చేస్తున్నారు. ఎన్నికలు వంద రోజుల్లో జరగనున్నాయన్న క్రమంలో గురజాల నియోజకవర్గంలో జరుగుతున్న పరిణామాలు పార్టీ విజయవకాశాలకు మారే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు. ఇప్పటికే నరసరావుపేట, సత్తనపల్లి నియోజకవర్గాల్లో ప్రత్యక్ష యుద్ధం సాగుతోంది. దీనికి అనుబంధంగా గురజాల నియోజకవర్గం కూడా చేరటంతో వైసిపి రాజకీయం మరింత రసవత్తరంగా మారుతుంది. జనవరి తొలి వారంలో నియోజకవర్గాలలో ఎవరు అభ్యర్థుల అన్న విషయం వైసిపి అధిష్టానం ప్రకటించకపోతే రోజురోజుకు వైసిపి బలం క్షీణ దశకు చేరే అవకాశం ఉంది. కాగా, ప్రస్తుతం జంగా కృష్ణమూర్తి కుటుంబంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలు వైపు దారితీస్తాయో నన్న చర్చ నియోజకవర్గంలో కొనసాగుతోంది. కాగా, వైసిపి లో జరుగుతున్న రాజకీయ పరిణామాలు టిడిపి తన అనుకూలంగా మార్చుకునే అవకాశాలు కూడా ఉన్నాయి. ఇటీవల ఆపరేషన్ ఆకర్ష్ కు తలుపులు తెరిచిన టిడిపి వైసిపి అసంతృప్తులను తమ వైపుకు తిప్పుకునే అవకాశాలు కూడా లేకపోలేదు. అయితే, జరుగుతున్న పరిణామాలు మాత్రం టిడిపి బేరీజు వేసుకుంటుంది.

## ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలి

(మొదటి పేజీ తరువాయి)

చేయాలన్నారు.పీఎం విశ్వకర్మ సర్పంచులకు, మున్సిపల్ కమిషనర్లకు వారి వారి లాగిన్ లో ఇవ్వబడిందని అన్నారు. మన జిల్లాకు సంబంధించి పూర్తి అప్లికేషన్ లో వివరాలను అందులో నమోదు చేయాలని సూచించారు. వైయస్సార్ చేయూత, ఆసరా, పెన్షన్స్, ఎలక్షన్స్, జగనన్న ఆరోగ్య సురక్ష - 2, 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రత్యేక కార్యక్రమాలు రూపకల్పన, బంగారు తల్లి - 2, మిషన్ శుభకృత్, సరిహద్దు బోర్డ్స్ ఏర్పాటు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి సమీక్ష నిర్వహించారు.ఈ సమావేశంలో అన్ని జిల్లా స్పెషల్ ఆఫీసర్లు, జిల్లా ఆఫీసర్లు, పలువురు మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పౌర హక్కులపై అవగాహన అవసరం

రెంటచింతల, మేజర్‌న్యూస్ పౌర హక్కులపై అవగాహన అవసరం రాజ్యాంగం ద్వారా కల్పించిన పౌర హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని రెంటచింతల ఎస్సై శామ్యూల్ రాజీవ్ కుమార్ అన్నారు రెంటచింతల మండలంలోని రెంటాల శనివారం పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించి ప్రజలకు రాజ్యాంగం ద్వారా హక్కులు కల్పించాలన్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ హక్కులకు ఎలాంటి భంగం కలిగినా చట్టపరమైన చర్యలు చేపట్టి హక్కుల సాధనకు కృషి చేయాలన్నారు. అనంతరం గ్రామసభ నిర్వహించారు.



కార్యక్రమంలో తాసీల్దార్ కె పుల్లారావు, మాజీ జెడ్పిటిసి భాస్కర్ రెడ్డి వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నాటు సారా విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్:మాచర్ల పట్టణం 29వ వార్డులో పెట్ బాటిల్లలో నాటుసారా విక్రయిస్తున్న వేల్పుల పేతురును అరెస్టు చేసినట్లు పట్టణ ఎస్సై సౌందర్ రాజన్ తెలిపారు. పేతురు వద్ద 42 నాటు సారా పెట్ బాటిల్స్ స్వాధీనపరచుకున్నట్లు, నాటు సారా మొత్తం పదిన్నర లీటర్లు సీజ్ చేసి కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరిచినట్లు ఎస్సై సౌందర్ రాజన్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎవరైనా అక్రమ మద్యము, నాటుసారా తయారు గంజాయి విక్రయించడం



లాంటి పనులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నాటు సారా విక్రయిస్తున్న వారిని పట్టుకున్న ఎస్ఐ, స్టేషన్ సిబ్బందిని సీఐ శరత్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు.

### కోర్టు క్యాలెండర్, డైరీ ఆవిష్కరించిన
## సీనియర్ సివిల్ జడ్జి "నాగ వెంకటలక్ష్మి"



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: సత్తెనపల్లి సీనియర్ సివిల్ జడ్జి కోర్టు హాల్లో శనివారం 2024 కోర్టు క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. 2024 కోర్టు క్యాలెండర్, డైరీలను సత్తెనపల్లి సీనియర్ సివిల్ జడ్జి డి. వెంకట నాగలక్ష్మి ఆవిష్కరించారు. ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఏఎల్ ) జాతీయ ప్రధాన కార్యదర్శి, ఏపీ బార్ కౌన్సిల్ సభ్యులు, చలసాని.అజయ్ కుమార్ సౌజన్యంతో 2024 కోర్టు క్యాలెండర్లు, డైరీలు ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ ఏపీ రాష్ట్ర శాఖ రూపొందించి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని, అన్ని బార్ అసోసియేషన్లతో పాటు న్యాయవాదులు అందరికి కోర్టుక్యాలెండర్లు, డైరీలు పంపిణీ చేయటాన్ని ప్రారంభించినట్లు ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నరిశేటివేణుగోపాల్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, మారూరి. లింగారెడ్డి, ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఏఎల్ ) పల్నాడు జిల్లా ఉపాధ్యక్షుడు, కల్లం వీర భాస్కర్ రెడ్డి, ఏజీపీ బాలే సైదా, సీనియర్ న్యాయవాదులు,ఏ ..వెంకటేశ్వర్లు, కె.హరిబాబు, గంగూరి అజయ్ కుమార్, నలబోతు. వెంకటేశ్వర్లు,అమర్ నాయక్, కోటేశ్వరరావు, వడియాలు.పాపారావు, వెంకటేష్ పాల్గొన్నారు.

## నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులుగా "రాఘవ యాదవ్"



సత్తెనపల్లి న్యూస్, మేజర్‌న్యూస్: మాజీ మంత్రివర్యులు, సత్తెనపల్లి నియోజ కవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి కన్నా లక్ష్మీనారాయణ సారథ్యంలో నియోజకవర్గ తెలుగు యువత కమిటీని ప్రకటించడం జరిగింది . అధ్యక్షు లుగా చిన్నబోయిన రాఘవరావు యాదవ్, ప్రధాన కార్యదర్శిగా వేనీగళ్ల సదాశివరావు, ఉపాధ్యక్షులుగా ముప్పాళ్ళ హనుమంతరావు, సయ్యద్ షేర్ అలీ, బందెల శేషయ్య, అధికార ప్రతినిధులుగా యామగిరి రంజాన్ వలి, గొల్లపల్లి వీరాంజనేయులు, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా మాలపాటి మహంకాళి రావు, చల్లా పుల్లారావు, దిడ్ల అచ్యుతరావు, ఉప్పు శ్రీహరి, గొరైపాటి వెంకటేశ్వర్లు, సెక్రెటరీలుగా దూళ్ళ శ్రీను, వంకాయలపాటి దేవ కుమార్, జెట్టి రామచంద్రరావు, సూదిరెడ్డి బ్రహ్మానందం, మేదరమెట్ల శ్రీను, సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా రాచకుంట్ల గంగాధర్ లను నియ మించారు. ప్రకటన అనంతరం కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ... పార్టీలో తెలుగు యువత కీలకమైన కమిటీ రానున్న ఎన్నికల్లో పార్టీ విజయం కోసం కృషి చేయాలి... యువత ప్రతి కార్యక్రమంలో పాలు పంచుకోవాలని తెలియజేశారు. కార్యక్రమ ంలో నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు చిన్నబోయిన రాఘవరావు యాదవ్, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి ఒక్కటి అజయ్ కుమార్, పల్నాడు జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షుడు నాగం కార్తీక్, పల్నాడు జిల్లా తెలుగు యువత కార్యదర్శి నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి



పిడుగురాళ్ల టౌన్, మేజర్‌న్యూస్: శుక్రవారం రాత్రి పిడుగురాళ్ల రిలయన్స్ పెట్రోల్ బంక్ వద్ద లారీ ఢీకొని వృద్ధురాలు మృతి చెందింది. మాచవరం మండలం పిల్లుట్ల నుంచి సత్తనపల్లి నియోజకవర్గం నకరికల్లు మండలం చేజర్లకు లింగిశెట్టి రత్తమ్మ వయసు 80 సంవత్సరాలు భర్త పుల్లయ్య ( లేటు)కొడుకు రామారావు తో బైక్ పై వెళు తుండగా పట్టణ పరిధిలోనే రిలయన్స్ పెట్రోల్ బంకు దగ్గర సత్తనపల్లి టు పిడుగురాళ్ల ప్రధాన రహదారిపై ట్రాలీ ఢీకొని రత్తమ్మ మృతి చెందింది. పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గురజాలకు తరలించారు.

# బంగారు భవిష్యత్తు కోసమే సీఎం జగన్ కృషి: ఎమ్మెల్యే నంబూరు



పెదకూరపాడు మేజర్‌న్యూస్: బాలల బంగారు భవిష్యత్తు బాగుండాలనే సీఎం శ్రీ వైఎస్ జగన్ గారు నాణ్యమైన విద్య అందిస్తున్నారని పెదకూర పాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు అన్నారు. అమరావతి మండలం మునగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యా ర్థులకు ఉచిత ట్యాబులు పంపిణీ చేశారు. ఈ సం దర్భంగా విద్యార్థులనుద్దేశించి ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడుతూ.. విద్యార్థులకు నాణ్యమై న విద్య అందించేందుకే సీఎం జగన్ ఉచి త ట్యాబులు అందజేస్తున్నారన్నారు. రూ.33,500 విలువైన ట్యాబులు సీఎం జగన్ విద్యార్థులకు ఉచితంగా అందజేస్తున్నారన్నారుప్రభుత్వం ఉచితం గా అందిస్తున్న రూ.17,500 కాగా... అందులో ఉపయోగించే బైజూస్ యాప్ విలువ రూ.15,500 అని చెప్పారు. ఒక్కొక్క ట్యాబ్ కోసం రూ.33 వేలు ఖర్చు చేస్తున్నామన్నారు. దీన్ని ఉపయోగించుకొని ఉన్నత చదువులు చదవాలని ఆకాంక్షించారు. ఇవే కాకుండా నాడు నేడు ద్వారా స్కూళ్ల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన ఏర్పాటు చేశారన్నారు. కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు తయారయ్యాయన్నారు. ప్రతి పేదవాడు చదువుకోవాలన్న సంకల్పంతో అమ్మఒడి, విదేశీ విద్యాదీవెన, విద్యాకానుక, వసతి దీవెన, జగనన్న గోరుముద్ద, ఫీజ్ రీయింబర్స్ మెంట్ వంటి ఎన్నో పథకాలను అమలు చేస్తున్నారన్నారు. ఉన్నత వర్గాలతో పాటు అణగారిన వర్గాలకు కూడా నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నారన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, మౌలిక వసతులు ఉపయోగించుకొని.. విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరలని ఆకాంక్షించారు.

# జనవరి మూడో తేదీ నుంచి మున్సిపల్ కార్మికుల సమ్మె



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: పెరి గిన ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు రూ 26,000 ఇవ్వాలని సీపీఐ ఏరియా కార్యదర్శి నాగభైరు రామ సుబ్బాయమ్మ, ఏఐటీయూసీ అనుబంధ మున్సిపల్ వర్కర్స్ యూని యన్ అధ్యక్షులు కోమరగిరి చెంచ య్య,కార్యదర్శి యోగయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం మున్సిపల్ కమిషనర్ అందుబాటులో లేకపోవడంతో పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ ఇస్మాయిల్‌కు అందజేశారు. ఈ సందర్భంగా వా రు మాట్లాడుతూ తమ సమస్యల సాధన కోసం జనవరి మూడో తేదీ నుంచి సమ్మెలోకి వెళుతున్నట్లు ప్రకటించారు. గతంలో ఈ నెల 27 తేదీ నుంచి సమ్మెలోకి వెళుతున్నట్లు ప్రకటించామని, అయితే చర్చల నేప థ్యంలో తమ నిర్ణయాన్ని వాయిదా వేసుకున్నట్లు తెలిపారు. చర్చలు విఫలమైన నేపథ్యంలో తిరిగి జనవరి 3 తేదీ నుంచి సమ్మెలోకి వెళుతున్న ట్లు ప్రకటించారు. రాష్ట్రంలోని వివి ధ మునిసిపల్ కార్పొరేషన్, పంచా యతీలలో పనిచేస్తున్న ఔట్ సోర్సిం గ్,పర్మినెంట్, పారిశుద్ధ్య, ఇంజనీ రింగ్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, కార్మి కులు,స్కూల్ స్వీపర్లు, డ్రైవర్లు, టాయి లెట్ వర్కర్ల సమస్యల పరిష్కారానికి అధికారులు చిత్త శుద్ధితో కృషి చేయా లన్నారు. పర్మినెంట్ పారిశుద్ధ ఇంజ నీరింగ్ కార్మికుల జిపిఎఫ్ ఖాతాలు సాంకేతిక సమస్య లు అంటూ ప్రభుత్వం వాయిదాలు వేయకుండా సత్వరం చెల్లించాల ని,సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వర్కర్లు విధులలో మరణిస్తే రూ. 30 లక్షలు ప్రమాదం జరిగితే రూ. 10 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. తదితర సమస్యల పరిష్కా రాలకి సమ్మె చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఐ టీయూసీ ఏరి యా అధ్యక్ష, కార్యద ర్శులు పేలూరి రామారావు, దాసరి వరహాలు, ఏఐ వైఎఫ్ జిల్లా కన్వీనర్ షేక్ సుభా ని, ఏపీ మహిళా సమాఖ్య ఏరియా కార్యదర్శి చెరుకుపల్లి నిర్మ ల, మున్సిపల్ వర్కర్స్ యూని యన్ నాయ కులు ఆవుల పోతురాజు, పెద్ద నాగేశ్వర రావుపాల్గొన్నారు.

# భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో బ్రహ్మరథం పడుతున్న మహిళలు



పిడుగురాళ్ల టౌన్, మేజర్‌న్యూస్: బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం పట్టణంలో మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, టీడీపీ, జనసేన నాయకులు దిగ్విజ యంగా కొనసాగిస్తున్నారు. ముందు గా పట్నంలోని అభయాంజనేయ స్వామి దేవాలయంలో పూజా కార్యక్ర మం నిర్వహించారు. అనంతరం ఆయా వార్డులలో వార్డు ఇంచార్జి, పార్టీ నాయకులు 3, 4వ వార్డులో పార్టీ ఆధ్వర్యంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులోని ప్రతి ఇంటికి వెళ్లి తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్ర బాబు నాయుడు రాష్ట్ర ప్రజల సంక్షేమ అభివృద్ధిని దృష్టిలో పెట్టు కొని తయారుచేసిన మేనిఫెస్టోని వివరించారు. ఈ మేనిఫెస్టో ద్వారా రాష్ట్రంలోనే ప్రతి ఒక్కరు లబ్ధి పొందుతారని అన్నారు. వీటిలో మహాశక్తి కింద 18 ఏళ్ల నిండిన ఆడబిడ్డలకు నెలకు రూ. 15 వందలు, తల్లికి వందనం ద్వారా పిల్లల చదువులకు ఏడాదికి రూ.15 వేలు దీపం పథకం ద్వారా ఏడాదికి 3 ఉచిత సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, నిరుద్యోగ యువకులకు యువగళం నిధి కింద నెలకు 3 వేలు, రైతులను ఆదుకునే అందుకు అన్నదాత పథకం కింద ఏడాదికి రూ.20 వేలు అందించటం జరుగుతుందన్నారు. అలాగే రాష్ట్రం లోనే బీసీలకు రక్షణ కలిగించేందుకు బీసీలకు రక్షణ చట్టం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఇంటికి మంచినీటి కొలాయి కనెక్షన్ వంటి సౌకర్యాలతో పాటు 5 సంవత్స రాలలో పేదల ఆదాయం రెట్టింపు అయ్యేలా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో వినూత్న ప్రణాళికలు జరుగుతుందని తెలిపారు. తెలు గుదేశం పార్టీ చేపట్టే భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్య క్రమాన్ని విజయవంతంగా తీసుకు వెళ్తున్నాం అన్నారు.

# ముప్పాళ్ళ నాగేశ్వరరావు పై అనుచిత వ్యాఖ్యలు హేయం: మేకపోతుల శ్రీనివాసరెడ్డి



మాచర్ల, మేజర్‌న్యూస్: నిత్యం పేదప్రజల పక్షా న పోరాడే సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు పై వినుకొండ ఎమ్మె ల్యే బొల్లా బ్రహ్మనాయుడు అనుచరులతో అను చిత వ్యాఖ్యలు, దిష్టిబొమ్మ దగ్ధం వంటి చర్యలు హేయమైన చర్య అని సిపిఐ మాచర్ల ఏరియా కార్యదర్శి మేకపోతుల శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం స్థానిక సీపీఐ కార్యాలయంలో శ్రీని వాసరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ అధికారం కోసం ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటను సీఎం జగన్ నిలబెట్టుకోవాలని, వినుకొండలో న్యాయం కోసం రోడ్డెక్కిన అంగన్వాడీలకు సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు మద్దతు పలకటం తప్పా అని ప్రశ్నించారు. నిత్యం పేదల పక్షాన పోరాడే పార్టీ సిపిఐ అని అన్నారు. పేదల పక్షాన నిలబడి వేలాది మందికి ఇళ్ల స్థలాలు ఇప్పించామని, మిర్చి రైతుల తరపున న్యాయపోరాటం చేసి పోరాడి న ఘనత సిపిఐ దే నన్నారు. ఇప్పటికైనా ముప్పాళ్ళ నాగేశ్వరరా వుకు ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనా యుడు అను చరులు వెంటనే క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలతో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని, త్వరలో తగిన బుద్ధి చెప్పేందుకు వినుకొండ ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన హెచ్చరించారు. సమావేశంలో టౌన్ సెక్రటరీ మిద్దె పోగు బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# రహదారి మధ్యలో ఉన్న గుంత పూడ్చండి



నరసరావుపేట మేజర్‌న్యూస్: నరసరావుపేట ఈశ్వర్ మహల్ సినిమా హల్ దగ్గర ప్రధాన రహదారిలో రోడ్డు కు మధ్యలో భూమి కుంగి పోయి పెద్ద గోయి ఏర్పడింది. ఆగోయి పుడ్చాలాంటూ శనివారం నరసరావుపేట ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమనికి టీడీపీ మద్దతుగా ఇచ్చింది. ఈ సందర్బంగా ఎంఐఎం పార్టీ నాయకులు మస్తాన్ వలి మాట్లాడుతూ ఆ రహదారి లో నిత్యం వేలాది వాహనాలు వస్తూ ఉంటాయి అని నిత్యం ఆ రహదారి వెంటనే జిల్లా అధికారులు కూడా వస్తుంటారని అతిపెద్ద గోయి అధికారులకు కనబడకపోవటం శోచనీయమన్నారు. ఆ గోతిలో ఎవరైనా ప్రమాదశాస్తూ పడితే ప్రాణాలు పోవటం ఖాయం అని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ గోయిని వెంటనే పుడ్చాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బిక్షాటన చేసి మేము పుడస్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు రసూల్, రఫీ నాగూర్, జానీ నాయకులు మౌలాలి, కరీముల్లా, సుభాని, కరీం తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

### టీడీపీ మాచర్ల మండల అధ్యక్షుడు నేరేటి వీరాస్వామి



విజయపురిసౌత్, మేజర్‌న్యూస్: చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని టీడీపీ మాచర్ల మండల అధ్యక్షుడు నేరేటి వీరాస్వామి యాదవ్ అన్నారు.విజయపురిసౌత్ లో బాబు సూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం శనివారం నిర్వహించారు.టీడీపీ నాయకులు ఇంటింటికి తిరిగి చంద్రబాబు ప్రజలకు ఇవ్వనున్న భరోసా కార్యక్రమాల గురించి వివరించారు.రాబోయే ఎన్నికల్లో టిడిపి ని గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా వీరాస్వామి యాదవ్ మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రం అభివృద్ధికి నోచుకోలేదని చెప్పారు.రాష్ట్రం మళ్ళీ అభివృద్ధి బాట పట్టాలంటే చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా చేసుకోవాలన్నారు. టీడీపీ,జనసేన పొత్తును ప్రజలు హర్షిస్తున్నారని చెప్పారు.రాబోయే ఎన్నికల్లో జూలకంటి బ్రహ్మారెడ్డి ని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో విజయపురిసౌత్ టీడీపీ అధ్యక్షుడు బొల్లా వెంకటేశ్వర్లు చౌదరి,జనసేన పార్టీ నాయకుడు రాహుల్,ఆడెపు కోటయ్య,మండల టీడీపీ బీసీ సెల్ అధ్యక్షుడు సీహెచ్ అప్పలరాజు,మైలపల్లి అప్పలరాజు, కట్టా రాజు, నూకరాజు, పవన్, రావుల శ్రీను బాలాజీ,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## బి వి ప్రీమియర్ లీగ్ సీజన్ 2 జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



వినుకొండ మేజర్‌న్యూస్: పట్టణంలోని మసీదు మాన్యంలో బివి ప్రీమియర్ లీగ్ సీజన్ 2 జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ కు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించిన పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వినుకొండ మాజీ శాసనసభ్యులు జి.వి ఆంజనేయులు నియోజకవర్గ జనసేన సమన్వయ కర్త లికొంజేటి నాగ శ్రీను రాయల్. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు జనసేన నాయకులు పాల్గొన్నారు.

# వైసిపిలో సీనియర్లకు సముచితస్థానం ఉంటుంది

## నియోజకవర్గంలో అందరినీ కలుపుకొని పోతున్నాం - పొరపొచ్చాలకు తావు లేకుండా చూసుకుంటున్నా: ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

పిడుగురాళ్ళ, మేజర్‌న్యూస్: రాబోయే ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని ముందుకు తీసుకు వెళ్లేందుకు స్థానిక శాసనసభ్యులు కాసు మహేష్ రెడ్డి కృషి చేస్తున్నారు. గురజాల నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులలో సమన్వయం లోపించిందని జరుగు తున్న ప్రచారానికి ఖండనగా ఆయన ఒక మీడియాకు ఇంటర్వ్యూ ఇచ్చారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో సీనియర్లకు సముచిత స్థానం ఉంటుందని, పార్టీ కోసం కష్టపడిన వారికి పార్టీ అండగా నిలుస్తుందని అన్నారు. గురజాల నియోజకవర్గం లో పార్టీ సీనియర్ నాయకుడు అయిన జంగా కృష్ణమూర్తికి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సముచిత స్థానం కల్పించారు అన్నారు. ఆయనను శాసనమండలి సభ్యులుగా ఎంపిక చేయడంతో పాటు, ప్రభుత్వ విప్పుగా కూడా నియమించడం జరిగిందన్నారు. దీంతో పాటుగా జంగా కృష్ణమూర్తి కుమారుడు జంగా వెంకటకోటయ్యకు పిడుగురాళ్ల జడ్పీటీసి మెంబర్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో సీనియర్లకు సముచిత స్థానం ఉందనడానికి ఇదే నిదర్శనంగా ఆయన పేర్కొన్నారు. రాజకీయ పార్టీలలో పొరపొచ్చాలు సహజమేనన్నారు. పార్టీలో చిన్నపాటి సమస్యలు ఉంటుంటాయి అన్నారు. వాటిని తామే కూర్చుని పరిష్కరించుకుంటామన్నారు. పార్టీలో అందరికీ గౌరవం ఉంటుందని, ప్రతి ఒక్కరికి తగిన గౌరవం ఇస్తామన్నారు. గురజాల నియోజకవర్గం లో అరాచక పాలన సాగుతున్న రోజులలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తనకు గురజాల నియోజకవర్గం శాసనసభ్యునిగా పోటీ చేయాలని చెప్పారు అన్నారు. జగన్మోహన్ రెడ్డి ఆదేశం మేరకు తాను గురజాల నియోజకవర్గం రావడం జరిగిందని



అన్నారు. నియోజకవర్గంలో ఉన్న పరిస్థితులను ఒక్కొక్కటిగా సరి చేసుకుంటూ పార్టీ బలోపేతం కృషి చేశామన్నారు. నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించిన తొలినాళ్లలో తాను అనేక సవాళ్లను ఎదుర్కొనవలసి వచ్చింది అన్నారు. ఏది ఏమైనప్పటికీ మొక్కవోని దీక్షతో, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అండతో, పార్టీ నాయకుల సహకారంతో పనిచేసి విజయాన్ని సాధించామన్నారు. అలాగే నియోజకవర్గ అభివృద్ధి విషయంలో కూడా రాష్ట్రస్థాయిలో పోటీపడ్డామన్నారు. పులివెందులకు నీటుగా నియోజకవర్గ అభివృద్ధికి 3417 కోట్ల రూపాయల నిధులు మంజూరుచేయించామన్నారు. పార్టీలో నాయకుల మధ్య తారతమ్యాలు లేకుండా సమన్వయంతో పార్టీ అభివృద్ధికి అంతా కలిసి కృషి చేస్తున్నామన్నారు. రాబోయే ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని నిలబెట్టటమే తమ ముందున్న ప్రధాన లక్ష్యంగా పేర్కొన్నారు. పార్టీ ఆదేశానుసారం పార్టీలోని నాయకులు పనిచేయాల్సి ఉంటుందన్నారు. పార్టీ నిర్ణయానికి ఎవరు అతీతులు కారని, పార్టీ చెప్పినట్లుగా నడుచుకోవడమే పార్టీ సభ్యుడిగా తమ బాధ్యత అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పై బురదజల్లేందుకే కొందరు ప్రయత్నిస్తున్నారని. దీనిలో భాగంగానే తమ పార్టీ నాయకుల వ్యాఖ్యలకు అసత్యాలను ప్రచారం చేస్తున్నారన్నారన్నారు.

# ఈవీఎంల భద్రతపై అప్రమత్తంగా ఉండాలి:జిల్లా కలెక్టర్



నరసరావుపేట మేజర్‌న్యూస్: ఎన్నికలు, రెవెన్యూ, పోలీస్ తదితర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ (ఈవీఎం), వీవీప్యాట్ గోదాము భద్రతకు పటిష్ట చర్యలు తీసుకుంటూ అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ లోతేటి శివశంకర్ ఆదేశించారు. మార్కెట్ యార్డులోని ఈవీఎం, వీవీప్యాట్ గోదామును అదనపు ప్రధాన ఎన్నికల అధికారి హరేంద్ర ప్రసాద్‌తో కలిసి శనివారం పరిశీలించారు. ఈవీఎంల భద్రతకు సంబంధించి చేపడుతున్న ఏర్పాట్లను పరిశీలించి, అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. త్వరలో సాధారణ ఎన్నికలు జరగనున్న దృష్ట్యా గోదాము భద్రతకు చేసిన కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లను కొనసాగించేలా చూడాలన్నారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రతి నెల ఈవీఎం, వీవీ ప్యాట్ గోదామును క్షుణ్ణంగా తనిఖీ చేసి, సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు తెలిపారు. గోదాము భద్రతపరంగా ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. అదే విధంగా ఈసీఐ, సీఈవో సూచనలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు గుర్తింపు పొందిన రాజకీయపార్టీల ప్రతినిధుల సమక్షంలోనూ ఈవీఎం, వీవీప్యాట్ గోదాము తనిఖీ ప్రక్రియ చేపడుతున్నట్లు తెలిపారు. సందర్శనలో డీఆర్వో కలెక్టరేట్ ఎన్నికల సెల్ సూపరింటెండెంట్ తదితరులు పాల్గొన్నారు.

# న్యూ ఇయర్ వేడుకలపై పిడుగురాళ్ల పోలీసుల ఆంక్షలు



పిడుగురాళ్ల టౌన్, మేజర్‌న్యూస్: నూతన సంవత్సన వేడుకలకు పిడుగురాళ్ల పట్టణం సిద్ధమవుతోంది. పార్టీల కోసం యువత వివిధ ప్లాన్లు వేసుకుంటు న్నారు. కాగా.. ఈ వేడుకలకి సంబంధించి పలు ఆంక్షలు పట్టణ పోలీసులు విధించారు. ఈ సందర్భంగా సిఐ పివి ఆంజనేయులు, ఎస్ఐ కోటయ్య, ఎస్ ఐ రబ్బానీ ఖాన్, ఎస్ ఐ కృష్ణారావు మాట్లాడుతూ న్యూఇయర్ వేడుకలను రాత్రి ఒంటి గంటకు ముగించాలి. వేడుకలు చేసే నిర్వాహకులు ముందుగానే పోలీస్ పర్మిషన్ తీసుకోవాలన్నారు. ప్రధాన రహదారిలో అతిగా మద్యం సేవించి వాహనాలు నడపటం, మైనర్లకు వాహనాలు ఇచ్చి వీధుల్లోకి పంపించడం, తీవ్రమైన నేరంగా పరిగణిస్తామన్నారు. అలాంటి వ్యక్తులకు, వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించటంతో పాటు, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు. ప్రజలకు ఇబ్బంది కలిగించేలా బహిరంగ ప్రదేశాలలో న్యూ ఇయర్ వేడుకలు నిర్వహించటం, కేక్ కట్ చేయటం వంటి చర్యలను ఉపేక్షించేది లేదన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ఎలాంటి చర్యలను ఉపేక్షించేది లేదని సి ఐ ఆంజనేయులు వెల్లడించారు.అశ్లీల నృత్యాలకు అనుమతి లేదు. 45 డెసిబుల్స్ శబ్ధం కంటే ఎక్కువ శబ్ధం ఉండొద్దు. పార్కింగ్ ఇబ్బందులు లేకుండా చూసుకోవాలి. సాధారణ పౌరులకు ట్రాఫిక్ సమస్య కల్పించొద్దు. సభలు, సమావేశాలలో లిక్కర్ మైనర్లకు అనుమతి లేదు. న్యూఇయర్ వేడుకల్లో డ్రగ్స్ వాడితే కఠిన చర్యలు తీసుకుంటాం. సమయానికి మించి లిక్కర్ సరఫరా చేయొద్దు అని సిఐ ఆదేశించారు.

# కౌన్సిల్ సమావేశంలో పలు అంశాలు ఆమోదం



మాచర్ల, మేజర్‌న్యూస్: మాచర్ల మున్సిపల్ కౌన్సిల్ సమావేశం శనివారం మున్సిపల్ చైర్మన్ మాచర్ల చిన్న ఏసోబు అధ్యక్షతన కౌన్సిల్ హాల్ నందు జరిగింది. సమావేశంలో పలు అంశాలను ఆమోదించారు. ఈ సమావేశంలో కమిషనర్ రమణబాబు, ఆర్ఐ వెంగయ్య, వైస్ చైర్మన్ పోలూరు నరసింహారావు, కౌన్సిలర్లు రామిశెట్టి వెంకటేశ్వర్లు, గట్ల అరుణ కోటిరెడ్డి, మేకపోతుల రామాంజిరెడ్డి, మదర్ సాహెబ్, మంద సంతోష్, మస్తాన్, తదితరులు ఉన్నారు.

## నూతన కేలండర్ ను ఆవిష్కరించిన కమిషనర్ రమణబాబు



మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్: మాచర్ల పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ నందు ముందస్తు నూతన సంవత్సర వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాచర్ల పట్టణ మున్సిపల్ కమిషనర్ ఇవి రమణబాబు పాల్గొన్నారు. ఈ సందర్భ ంగా కమిషనర్ రమణబాబు మాట్లాడుతూ మాచర్ల నియోజకవర్గ ప్రజలం దరికీ ముందుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు. అనం తరం నూతన సంవత్సరానికి సంబంధించిన స్కూల్ క్యాలెండర్ ను ఆవిష్కరించారు. పాఠశాల ప్రిన్సిపాల్ హనుమంతరావు, యాజమాన్యం శ్రీధర్ గుప్తా, సదాశివరాజు, హరీష్ చంద్ర, విద్యార్థిని విద్యార్థులకు వారి తల్లితండ్రులకు శ్రేయోభిలాషులందరకి ముందుగా నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియచేశారు. ప్రతి ఒక్కరు ఈ నూతన సంవత్సరంలో సంతోషంగా ఉండాలని, విద్యార్థులు అందరూ ఉన్నత శిఖరాలను అధిరో హించాలని ఆకాంక్షించారు. కార్యక్రమం అనంతరం పాఠశాల యాజమా న్యం మున్సిపల్ కమిషనర్ రమణబాబును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పోరాడి పోరాడి తీరుతాం సాధించి సాధించి తీరుతాం



పిడుగురాళ్ల టౌన్, మేజర్‌న్యూస్: పోరాడి పోరాడి తీరుతాం, సాధించి సాధించి తీరుతాం, భగభగ మండే సూర్యుడిని చూడు, అంగన్వాడి సత్తా చూడు అనీ నినాదాలతో పట్టణంలో మారుమోగించారు. అంగన్వాడీలు సమస్య పరిష్కరించాలని కోరుతూ 19వ రోజు పిడుగురాళ్ల పట్టణంలో 17వ సచివాలయం, శ్రీనివాస్ కాలనీలో, బి ఆర్ జె సి సచివాలయం, శివాలయం శివాలయం దగ్గర సచివాలయం మాచవరం మండల కేంద్రం సచివాలయాల్లో తమ సమస్యలు వెంటనే పరిష్కరించాలని అంగన్వాడీలు సచివాలయ కార్యదర్శులకు విజ్ఞాపన పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ సెంటర్ తాళాలు పగలగొట్టొద్దని , న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడానికి తమ వంతు సహాయం అందించాలని వారు విన్నవించుకున్నారు. వినతి పత్రాలు అందజేసిన అనంతరం 19వ రోజుసమ్మె పాల్గొని కొనసాగించారు. వినతి పత్రం అందజేసిన వారిలో డి శాంతమని, సువర్ణ ,రాణి , శోభారాణి , విజయ రాణి ,అరుణ , బుజ్జి , మాచవరం సచివాలయంలో రాధిక , భవాని, తదితరులు వినతి పత్రం అందజేశారు.

## 19వ రోజుకు జరిగిన అంగన్వాడీల సమ్మె



వినుకొండ, మేజర్‌న్యూస్: అంగనవాడి సమ్మె 19వ రోజుకు చేరుకున్నాయి శనివారం కార్యక్రమానికి వినుకొండ నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు రాయల శ్రీనివాసరావు పాల్గొని సంఘీభావం తెలిపారు వెన్నపూస వాగునందుగల అంగనవాడి కేంద్రాలు తాళాలు పగల కొడుతున్న సెంటర్ దగ్గరికి వెళ్లి సూపర్వైజర్స్ సెంటర్స్ తాళాలు పగలగొట్టడం డిపార్ట్మెంట్ వాళ్ళ చేత పని చేయిస్తామని ఆ విధానం సరికాదని మాట్లాడడం జరిగింది అలాగే తరువాత సచివాలయాల కు వెళ్లి అడ్మిన్స్ కి మా సమస్యలు చెప్పి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు హనుమంత రెడ్డి, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి ఏ మారుతి వరప్రసాద్, అంగలకుదురు ఆంజనేయులు బండి. కోటయ్య ,అంగనవాడి జిల్లా కోశాధికారి ఏ యల్ .ప్రసన్నకుమారి, సెక్టార్ లీడర్స్ మున్ని, విజయ కుమారి, పి ఉమాశంకరి కృష్ణకుమారి, నాగజ్యోతి, డి. బీబులు, నిర్మల, శ్రీదేవి తిరుమల దేవి మధ్యాహ్న భోజనం అధ్యక్షురాలు తిరుమల లక్ష్మి, తదితరులు పాల్గొని నిరసన తెలిపారు.

# వైసీపీ అవినీతిని ప్రజల్లోకి తీసుకు వెళ్ళాలి: జీవి





వినుకొండ, మేజర్‌న్యూస్: ప్రజా వ్యతిరేక వైసిపి ప్రభుత్వం దుర్మార్గాలు, అవినీతి, అక్రమాలను ప్రతి టిడిపి కార్యకర్త ప్రజల్లోకి తీసుకువెళ్లాలని పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు టిడిపి శ్రేణులను కోరారు. శనివారం స్థానిక గంగినేని కళ్యాణ మండపంలో జరిగిన టిడిపి నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశానికి జీవి హాజరై మాట్లాడారు. సైకో పాలనతో రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నారని వారికి నమ్మకం కలిగించాల్సిన బాధ్యత టిడిపి శ్రేణులపై ఉందన్నారు. జనసేన టిడిపి పొద్దుతో సైకో జగన్ రెడ్డి ప్రభుత్వం ఇంటికి పోవటం ఖాయమని, ఓటమి భయంతో అధికారాన్ని అడ్డం పెట్టుకొని దొంగ ఓట్లు చేరిస్తున్నారని వాటిని అరికట్టేందుకు టిడిపి కార్యకర్తలు పోరాటం చేయాలన్నారు. టిడిపి జనసేన పొత్తు ఉండకూడదని నాలుగున్నర ఏళ్లగా జగన్ రెడ్డి చేసిన ప్రయత్నం నెరవేరలేదని, ఇరు పార్టీల మధ్య విభేదాలు సృష్టించేందుకు పేటీఎం బ్యాచ్ పనిచేస్తుందని అలాంటి యుక్తులను తిప్పి కొట్టాలన్నారు. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం ద్వారా ఇంటింటికి తిరిగి వైసిపి అక్రమాలను దుర్మార్గాలను ప్రజలకు వివరించాలని తెలిపారు. కార్యక్రమంలో అన్ని మండలాల పార్టీ అధ్యక్షులు మీసాల మురళీకృష్ణ యాదవ్, మాదినేని ఆంజనేయులు,తిరుమల శెట్టి బాలయ్య, జరపాల గోవింద నాయక్,టీడీపి నాయకులు టౌన్ సౌదాగర్ జానీ భాషా పి.వి సురేష్ బాబు, పత్తి పూర్ణచంద్రరావు, వంకాయలపాటి పేరయ్య, పెమ్మసాని నాగేశ్వరరావు, పెసల వెంకటనారా యణ, అరికట్ల వాసుదేవరెడ్డి, భచ్చు అంజి రెడ్డి,ముత్తినేని ఏడుకొండలు, మక్కెన కొండలు కర్నాటి వెంకటరెడ్డి, మద్దుకురి రాంబ్రహ్మం,వజ్రాల కృష్ణారెడ్డి, ముంద్ర సుబ్బారావు సోంపల్లి బ్రహ్మయ్య, అయినాల కోటేశ్వర రావు,రాపర్ల జగ్గారావు నాయకులు పాల్గొన్నారు.

## హామీల అమలులోనూ జగన్ మార్క్ మోసం



నరసరావుపేట, మేజర్‌న్యూస్: మేనిఫెస్టో బైబిల్,ఖురాన్,భగవద్గీత అంటూ సుద్దులు చెప్పిన జగన్ రెడ్డి..పాదయాత్రలో,ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన 730 హామీల్లో 15శాతం హామీలు మాత్రమే అమలు చేశారని తెలుగు దేశం పార్టీ నరసరావుపేట నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ చదరవాడ అన్నారు. శనివారం తెలుగుదేశం పార్టీ రూపొందించిన జగన్ రెడ్డి హామీల అమలులో 85 శాతం ఫెయిల్ పుస్తకాన్ని ఆవిష్కరించారు.ఎన్నికలకు ముందు నెత్తిన ముద్దులు పెట్టి,నవరత్నాల పేరుతో నమ్మించి అధికారంలోకి వచ్చాక అన్ని వర్గాల ప్రజల్ని జగన్ రెడ్డి మోసం చేశాడన్నారు.బడుగు,బలహీన వర్గాలను సంక్షేమం మాటున గొంతు కోశాడని విమర్శిం చారు.ఉద్యోగాల భర్తీలో దగా చేసి,జాబ్ క్యాలెండర్ పేరుతో ద్రోహం చేశాడని మండిపడ్డారు.ప్రతి సభలోనూ 99 శాతం హామీలు అమలు చేశానని చెప్పుకునే జగన్ రెడ్డి...ప్రత్యేక హోదా, జాబ్ క్యాలెండర్,2.30 లక్షల ఉద్యోగాల భర్తీ,మద్య నిషేధం,రూ.3వేల పెన్షన్ హామీలు అమలు ఏమైందని ప్రశ్నించారు.ఇన్ని హామీలు కళ్ల ముందు కనిపిస్తున్నా ఇంకా 99శాతం పూర్తి చేశానని చెప్పుకోవడం జగన్ రెడ్డి దిక్కుమాలిన రాజకీయాలకు నిదర్శనమన్నారు.అంగన్వాడీల వేతనా ల పై మాట తప్పి మడమ తిప్పారు,మున్సిపల్ కార్మికు ల్ని రోడ్డున పడేసిన జగన్ రెడ్డి ఇంకా ఉద్ధరించానని చెప్పుకుంటే ప్రజలు చీపుర్లతో కొట్టి తరమడం తథ్యమని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుడి మరమత్తులకు 50 వేలు అందజేసిన జ్ఞానేశ్వర ఫౌండేషన్



చిలకలూరిపేట, మేజర్ న్యూస్ పట్టణం పోలి రెడ్డి పాలెంలో వెంచేసి ఉన్న సిద్ధి, బుద్ధి వినా యకుని గుడి మరమ్మత్తుల చేయవలసిన పరిస్థితి ఏర్పడింది. దీని నిమిత్తం జ్ఞానేశ్వర ఫౌండేషన్ స్పందించింది. సంస్థ చైర్మన్ జాన్ సైదా 50వేల రూపాయలను గుడి కమిటీ సభ్యులకు అందజేసారు. ఈ కార్యక్ర మంలో తీయ్యగూర అంజి రెడ్డి, మాను కొ ండ శేషి రెడ్డి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు .

## నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలే: ఎస్సై ఎం.శివ



దుర్గి,మేజర్‌న్యూస్:నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా డిసెంబర్ 31 అర్ధరాత్రి నుంచి చట్ట పరమైన నిబం ధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకోనున్నట్లు ఎస్సై ఎం.శివ హెచ్చ రించారు. ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించకుండా నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని దుర్గి ఎస్సై ఎం.శివ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ ప్రదేశాలలో మ ద్యం సేవించడం నిషేధం అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగం గా పల్నాడు జిల్లా అంతటా సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమల్లో వుంటు ంది. కావున ప్రజలు ఎవరైన ఏవైనా సభలు, సమావేశాలు మరియు ఊరేగింపులు వంటి వాటిని నిర్వ హించాలంటే తప్పనిసరిగా అను మతి తీసుకోవాలని కోరారు. ప్రజల కు, వన్యప్రాణులకు మరియు చుట్టు పక్కల పరిసరాల వాళ్ళకి ఇబ్బంది కలిగే విధంగా ఫైర్ క్రాకర్స్ కాల్చడం నిషేధం అన్నారు.ప్రజలకు అసౌక ర్యం కలిగించేలా ఎటువంటి కార్యక్ర మాలు నిర్వహించవద్దని ఆయన కోరారు. ముఖ్యంగా యువత ఇటు వంటి కార్యక్రమాలకు దూరంగా ఉండాలని అన్నారు. మండలంలో రోజు మాదిరిగానే దుకాణంలో సమయానికి మూసివేయాలని అన్నా రు. గ్రామాల్లో ఎటువంటి అవాం ఛనీయ సంఘటన జరగకుండా పోలీ సు నిఘా ఉంటుందన్నారు. ప్రజలు పోలీసు వారికి సహకరించి నూతన సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితాలలో ఆనందాలు నింపాలని, అందరూ సుఖసంతోషాలతో జీవించాలని ఆశిస్తున్నట్టు ఎస్ఐ శివ తెలిపారు.

## పారిశుద్ధ కార్మికులు అర్ధనగ్న ప్రదర్శన




పిడుగురాళ్ల టౌన్, మేజర్‌న్యూస్: రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా పారిశుద్ధ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ 5వ రోజు పిడుగురాళ్ల పట్నంలో అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు. జానపాడు రోడ్డు నుండి బ్యాంక్ సెంటర్, సిని మాలు సెంటర్ నుండి ఐలాండ్ సెం టర్ వరకు కార్మికులు భారీ ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా సి.ఐ.టి. యు మండల కార్యదర్శి తెలకపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆంధ్రప్ర దేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారానికి రాకముందు పాదయాత్ర సందర్భం గా మాట్లాడుతూ ఇలాంటి మురికి పనులు నెలకు లక్ష రూపాయలు జీతం ఇచ్చినా చేయరని,తాను అధికా రంలోకి వస్తే కాంట్రాక్ట్ కార్మికులం దరినీ పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చి , నేడు మాట తప్పారని ,మడ మ తిప్పారని ఆయన విమర్శించారు. అత్యున్నతమైన న్యాయస్థానం సుప్రీం కోర్టు ఒకే రకమైన పని చేసే వారికి ఒకే రకమైన జీతం అమలు చేయాల ని తీర్పు చెబితే ఈరాష్ట్ర ప్రభుత్వం తీర్పును పక్కనపెట్టిందంటే కార్మికుల పట్ల ఈ ప్రభుత్వానికి ఉన్న నిర్లక్ష్యం ఏమిటో అర్థం అవుతుందని ఆయన విమర్శించారు. కావున ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సమస్య లను వెంటనే పరిష్కరించాల ని, కనీస వేతనం రూ.26,000 ఇవ్వా లని , ఆప్కోస్ సంస్థను రద్దు చేయా లని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని, సంక్షేమ పథకాల అమలు చేయాలని, వారు అర్ధనగ్న ప్రదర్శన చేస్తూ నినాదాలు ఇచ్చారు.ఈ ప్రదర్శ నలో పారిశుద్ధ కార్మికులు కె సీతారా మయ్య,కొండలు, రామారావు, ప్రతా పు , పరమేశ్వరరావు ,సురేంద్ర , శ్యాంకోటి , వెంకటేశ్వర్లు ,నాగేంద్ర బాబు, కంప వీరమ్మ , దేవరకొండ లక్ష్మి ,సుజాత పాల్గొన్నారు.






- బాపట్ల సమీపంలోని ముత్తాయపాలెం అటవీ ప్రాంతంలో అత్యంత అరుదైన గ్రేహార్డ్ బిల్ పక్షి కనిపించింది. పాకిస్థాన్‌లోని పంజాబ్, మనదేశంలోని హిమాలయాలలో ఈ పక్షి ఎక్కువగా కనిపిస్తుంది.
- వరలక్ష్మి అనే పత్తి వంగడాన్ని సృష్టించిన కె.పాపారావు మరణించారు. ఈయన కర్ణాటక రాష్ట్రంలోని రాయచూర్ జిల్లా సింగనూర్‌లో స్థిరపడ్డ తెలుగు సంతతి ఆదర్శ రైతు.
- వైయస్ఆర్ జిల్లా మైదుకూరు మండలం పిచ్చిరెడ్డి పల్లె సమీపంలో తొమ్మిదవ శతాబ్దం నాటి వీరగల్లు లభించింది. ఈ శాసనంలో యువకునితో పాటు ఒక కుక్క కూడా ఉంది. గోసంపద పరిరక్షణలో పులి దాడిలో మరణించిన యువకునికి సంస్మరణగా దీనిని ఏర్పాటు చేశారని భావిస్తున్నారు.
- రాష్ట్ర విభజనలో ఆంధ్రప్రదేశ్ వాటాగా వచ్చిన నిజాం కాలం నాటి తొలితరం బస్సు దక్కన్‌క్వీన్‌ను విజయవాడ ఆర్‌టిసి బస్టాండ్‌లో ఉంచారు.
- తిరుపతిలోని వినాయక్ సాగర్ సమీపంలో నిర్మించిన దేశంలోకెల్లా పెద్దదైన మురుగు నీటి శుద్ధి ప్లాంట్‌ను ప్రారంభించారు.
- తెలంగాణ స్టేట్ స్టాటిస్టికల్ అబ్‌స్ట్రాక్ట్ పబ్లికేషన్‌ను రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్‌చైర్మన్ బోయిన్‌పల్లి వినోద్ కుమార్ ఆవిష్కరించారు. 2011 నాటికి తెలం గాణ మొత్తం జనాభా 3,50,03,674. జనాభాపై ఏర్పాటైన జాతీయ కమిషన్ అంచనాల ప్రకారం 2021లో తెలంగాణలో 3,77,25, 000 జనాభా ఉండగా, 2031నాటికి ఆ సంఖ్య 3,92,07,000 చేరుకుంటుందని అంచనా వేశారు.
- ప్రధానమంత్రి నరేంద్రమోడీ రచించిన ఎగ్జామ్ వారియర్ పుస్తకం తెలుగు అనువాదాన్ని గవర్నర్ విశ్వభూషణ్ హరి చందన్ ఆవిష్కరించారు. నేషనల్ బుక్ ట్రస్ట్ ఈ పుస్తకాన్ని ప్రచురించింది.
- బాపట్ల సూర్యలంక ప్రాంతంలోని అడవులలో శ్రీలంక, తమిళనాడు, కేరళ అడవులలో సంచరించే మాల్కోహా అనే పక్షులు వలస వచ్చాయి ఈ పక్షికి రెండు కాళ్ళు ముందుకు మరో రెండు వెనుకకు ఉంటాయి
- సత్యభామ పాత్రలకు ప్రతి రూపంగా నిలిచిన అలనాటి నాయక జమున మరణించారు.
- మన ఊరు-మన బడిలో భాగంగా సిరిసిల్ల జిల్లా గంభీరావుపేటలో నిర్మించిన కేజీ టూ పీజీ క్యాంపస్‌ను విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డితో కలిసి మంత్రి కేటీఆర్ ప్రారంభించారు.
- సింగరేణి సంస్థ జనవరిలో 68.4లక్షల టన్నుల బొగ్గును రవాణా చేసి సరికొత్త రికార్డును నెల కొల్పింది.
- 1970-71లో ఆహార ఉత్పత్తుల దిగుబడిలో దేశంలో 23వ స్థానంలో ఉన్న తెలంగాణ (ఉమ్మడి ఆంధ్రప్రదేశ్) 2019-20లో సరాసరి మూడో స్థానానికి ఎగబాకింది. గతంలో తెలంగాణలో హెక్టారుకు 781 కిలోల ఆహార ఉత్పత్తులు దిగుబడి కాగా ప్రస్తుతం ఇది 3,483 కిలోలకు పెరిగింది.
- ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం జాతరలో సమ్మక్క సారలమ్మ తల్లులకు భక్తులు బంగారం(బెల్లం) కానుకగా సమర్పిస్తున్నారు.
- తెలంగాణలో ఇంటింటికీ స్వచ్ఛమైన నల్లా నీళ్లను సరఫరా చేస్తున్న మిషన్ భగీరథ పథకం గూర్చి పార్లమెంటులో ప్రవేశపెట్టిన ఆర్థిక సర్వేలో ప్రత్యేకంగా ప్రస్తావించారు.
- కాకినాడ జిల్లా తుని సమీపంలో గొంప కొండ వద్ద యలమంచిలి చాళుక్యుల కాలం నాటి శాసనం లభించింది. ఇది క్రీ.శ.12వ శతాబ్దానికి చెందినది
- అష్టకాల నృసింహరామ శర్మ(80) కన్నుమూశారు. అష్టావధానంతో సమకూరిన డబ్బుతో అనంతసాగర్‌లో ఆయన సరస్వతి ఆలయాన్ని కట్టించారు.
- జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహ స్వామి ఆలయ గుట్ట వద్ద ఆదిమానవుల ఆనవాళ్లను గుర్తించారు.
- భారత్‌లో తొలిసారి హైదరాబాద్ ఆతిథ్యమిచ్చిన ప్రతిష్ఠాత్మక ఫార్ములా-ఈ ప్రపంచ చాంపియన్‌షిప్‌లో జాన్ ఎరిక్ వెర్న్ టైటిల్‌గెలుచుకున్నాడు.
- యూరోపియన్ కామన్ క్రెస్టల్ (చిట్టి డేగ) కడప జిల్లా సిద్ధవటం సమీపంలో కనిపించింది.
- ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌గా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను నియమించారు. ప్రస్తుత గవర్నర్ బిస్వభూషన్ హరిచందన్‌ని ఛత్తీస్‌గఢ్‌కు నూతన గవర్నర్‌గా నియమించారు.
- కాకతీయుల కాలం నాటి నాణేల చరిత్రను, వాటి ప్రాధాన్యతను వివరిస్తూ ప్రముఖ నాణేల అధ్యయన నిపుణులు డా.రాజిరెడ్డి రచించిన'కాకతీయకాయిన్స్' పుస్తకాన్ని మంత్రి హరీశ్‌రావు ఆవిష్కరించారు.
- తల్లిపాల ప్రాముఖ్యతను వివరించడం, వాటిని పాటించడంలో కామారెడ్డి జిల్లా బాన్సువాడ మాతా-శిశు ఆసుపత్రికి ప్రతిష్టాత్మకమైన బ్రెస్ట్ ఫీడింగ్ ఫ్రెండ్లీ అక్రి డేషన్ గ్రేడ్-1 వచ్చింది.



- తెలుగు సినిమాకి సాంస్కృతిక తేజాన్ని, ఉత్తేజాన్ని నింపిన కళాతపస్వి కే విశ్వనాథ్(92) కన్నుమూశారు. ఆయనకు జాతీయస్థాయిలో ఎంతో పేరు తెచ్చిన శంకరా భరణం 1980 ఫిబ్రవరి 2న విడుదలైంది. అదేరోజున ఆయనయాదృచ్ఛికంగా కన్నుమూశారు.
- హైదరాబాద్‌లో జరుగుతున్న బయో ఏషియా సదస్సులో 2023 సంవత్సరానికి గాను జీనోమ్ వ్యాలీ ఎక్స్‌లెన్స్ అవార్డును ప్రొఫెసర్ రాబర్ట్ ఎస్ లాంగర్‌కు వర్చువల్‌గా అందజేశారు.
- జనగామజిల్లా పాలకుర్తి మండలం విస్నూరు గ్రామంలో కాకతీయుల కాలం నాటి రుద్రమదేవి శిలాశాసనం ఉన్నట్టు చరిత్ర పరిశోధకుడు రెడ్డి రత్నాకర్‌రెడ్డి తెలిపారు.
- 1130ఫిబ్రవరి 24న రామానుజా చార్యులచే శంకుస్థాపన చేయబడ్డ తిరుపతి నగరానికి జన్మదిన వేడు కలు నిర్వహించారు.
- అంతర్జాతీయ యోగా కేంద్రానికి వరంగల్ జిల్లా నెక్కొండలోని 180 ఎకరాల స్థలాన్ని కేటాయించారు.
- 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన దేశ తలసరి ఆదాయ గణాంకాల్లో తెలంగాణ అగ్రస్థానంలో నిలిచింది. నేషనల్ స్టాటిస్టికల్ ఆఫీస్ విడుదల చేసిన ఈ గణాంకాల ప్రకారం తెలంగాణ తలసరి ఆదాయం రూ.3,17,115.





- ఆంధ్రప్రదేశ్‌లో మార్చి 15 నుండి పూర్తిస్థాయిలో ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని అమలు చేస్తారు.
- కేంద్ర పశు సంవర్ధక శాఖ 2021-22కు సంబంధించి 20వ పశుగణన నివేదికను విడుదల చేసింది. దేశంలోనే అత్యధిక గొర్రెలు గల రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది. మొత్తం 1,90,63,058 గొర్రెలతో రాష్ట్రం మొదటి స్థానం దక్కించుకొన్నది. తెలంగాణ తర్వాత 1.76 కోట్ల గొర్రెలతో ఆంధ్రప్రదేశ్ రెండో స్థానంలో, 1.10కోట్ల గొర్రెలతో కర్ణాటక మూడో స్థానంలో నిలిచాయి. గుడ్ల ఉత్పత్తిలో తెలంగాణ మూడో స్థానంలో ఉన్నది. తొలిస్థానంలో ఏపీ, రెండో స్థానంలో తమిళనాడు ఉన్నాయి.
- విజయవాడలో నిర్వహించిన అహింసారన్‌కి ముఖ్య అతిథిగా ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పీటీ ఉష హాజరయ్యారు.
- ఆంధ్రప్రదేశ్‌కు రాజధానిగా అమరావతి మాత్రమే ఉండాలని అమరావతి రైతుల ఉద్యమం 1200 రోజులు పూర్తి అవ్వటంతో శ్రీకాకుళం జిల్లా అరసవిల్లి చేరుకున్నారు. గతంలో చేపట్టిన అమరావతి టు అరసవిల్లి పాదయాత్ర రామచంద్రపురం వద్ద 2022 అక్టోబర్, 23న ఆగిపోయింది.
- హైదరాబాద్‌కు చెందిన స్పేస్ టెక్ స్టార్టప్ సంస్థ స్కైరూట్ తమ 3డీ ప్రింటెడ్ క్రయోజనిక్ ఇంజిన్ ధావన్-2 లాంగ్ డ్యూరేషన్ టెస్ట్‌ను విజయవంతంగా పరీక్షించింది. గత ఏడాది నవంబర్‌లో 'విక్రమ్-ఎస్' ప్రయోగం ద్వారా దేశంలో రాకెట్‌ను ప్రయోగించిన తొలి ప్రైవేట్ సంస్థగా స్కైరూట్ రికార్డు సృష్టించిన విషయం తెలిసిందే.
- సికింద్రాబాద్ నుంచి తిరుపతి మధ్య నడిచే వందే భారత్ రైలును ప్రధాని నరేంద్ర మోదీ జెండా ఊపి ప్రారంభించారు.
- ఏపీలో ప్రభుత్వ వాహనాలకు ఇక 40జీ సిరీస్ కేటాయిస్తారు.
- భారత నౌకా దళానికి చెందిన తొలి వాటర్ జస్ట్ ఫాస్ట్ అటాక్ క్రాఫ్ట్ ఐఎన్ఎస్ తుర్ముగ్లికు వీడ్కోలు పలికారు మాల్దీవులతో జరిగిన ఒప్పందంలో భాగంగా దీన్ని ఆ దేశానికి అప్పగిస్తారు.
- ఫ్యామిలీ డాక్టర్ అనే పథకాన్ని ఏప్రిల్ ఆరవ తేదీన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పల్నాడు జిల్లా చిలకలూరిపేట మండలం లింగం గుంట్ల గ్రామంలో ప్రారంభించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వైద్యులు 108 వాహనంలో విలేజ్ క్లినిక్‌ను సందర్శించి ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహి స్తారు. వికలాంగులు, మంచంలో నున్న రోగుల కు ఇంటివద్దే వైద్య చికిత్స ను అందిస్తారు.
- హైదరాబాద్ నగరంలో 125 అడుగుల ఎత్తులో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేశారు. పద్మభూషణ్ అవార్డు గ్రహీత రాంవన్‌జీ సుతార్, ఆయన కుమారుడు అనిల్ సుతార్ విగ్రహ నమూ నాలను తీర్చిదిద్దారు.
- తన అద్భుత ప్రతిభతో అటు క్రీడలతో పాటు చదువుల్లో రికార్డులు తిరుగ రాస్తున్న హైదరాబాదీ నైనా జైస్వాల్ 22 ఏళ్ల కే డాక్టరేట్ పట్టా అందుకున్న పిన్న వయసు భారతీయురాలిగా అరుదైన ఘనత సొంతం చేసుకుంది. ఆదికవినన్నయ్య విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ పట్టా అందుకుంది. రాష్ట్రంలోని మహబూబ్‌నగర్ జిల్లా పై 'ఏ స్టడీ ఆన్ రోల్ ఆఫ్ మైక్రో ఫైనాన్స్ ఇన్ వుమెన్ ఎంపవర్‌మెంట్' అనే టాపిక్‌పై నైనా తన పరిశోధన చేసింది.
- రెండు సింగపూర్ ఉపగ్రహాలను పీఎస్ఎల్వీ సీ 55 విజయవంగంగా నింగిలోకి పంపింది.
- శ్రీకాకుళం జిల్లాలోని మూలపేటపోర్టుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ భూమిపూజ చేశారు.
- డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించారు.
- హైదరాబాద్ నెక్లెస్‌రోడ్డులో నీరా కేఫ్‌ను ప్రారంభించారు.
- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 'టెలి-మెంటల్ హెల్త్ సర్వీసెస్'ను ప్రారంభించింది. మానసిక సమస్యలతో



సతమతమవుతున్న వారు, ఒత్తిడికి గురవుతున్న వారు టోల్ ఫ్రీ నంబర్ 14166 లేదా 18009 14416ను సంప్రదించవచ్చు.
- కొలిచాల మల్లినాథసూరి పేరిట ఆయన జన్మస్థలమైన మెదక్ జిల్లా కొల్చారంలో సంస్కృత విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలనిప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది.
- హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ పరిధి బీఎన్ఆర్ హిల్స్ వద్ద గల తాబేలు గుండు కింద కొత్త రాతియుగపు ఆనవాళ్లను గుర్తించారు.
- జనసేన పార్టీ గుర్తు గాజు గ్లాసును ఎన్నికల సంఘం ఫ్రీ సింబల్ జాబితాలో చేర్చింది.
- కాకతీయ రాణి రుద్రమదేవి మరణకాలాన్ని తెలియజేసే శాసనం పల్నాడు జిల్లాలోని కృష్ణానది ఒడ్డున ఉన్న బైరవ గుట్టపై లభ్యమైంది. ఈ వివరాలతో రుద్రమ దేవి 1289 సంవత్సరం నవంబర్ మాసంలో చనిపోయినట్లుగా భావిస్తున్నారు.
- జనగామజిల్లా పాలకుర్తి మండలం వల్మిడి గ్రామం లోని రాములోరి గుట్టపై శాతవాహనుల కాలం నాటి ఆనవాళ్లను గుర్తించినట్టు చరిత్ర పరిశోధకుడు రెడ్డి రత్నాకర్‌రెడ్డి తెలిపారు.శాతవాహనులకు విదేశాలతో వాణిజ్య సంబంధాలున్నట్టు తమపరిశీలనలో తేలిందని చెప్పారు.
- 2022-23 ఆర్థిక సంవత్సరం లెక్కల ప్రకారం. తెలంగాణ రూ.2,75,443 తలసరి ఆదాయంతో దేశంలోనే నంబర్‌వన్ స్థానంలో ఉన్నది.
- ఆంధ్రప్రదేశ్‌లోని కడప జిల్లాకు చెందిన ప్రముఖ తెలుగు కథా రచయిత, సాహితీవేత్త కేతు విశ్వనాథ్ రెడ్డి(84) మరణించారు.
- 2014 జూన్ 2న ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన కల్వకుంట్ల చంద్రశేఖరరావు 2023 జూన్2తో తొమ్మిదేళ్ల పదవీకాలాన్ని పూర్తి చేసుకున్నారు. తద్వారా తెలుగు రాష్ట్రానికి, నిరంతరాయంగా, అత్యధికకాలం ముఖ్య మంత్రిగా రికార్డు సృష్టించారు. ముఖ్య మంత్రులుగా పనిచేసిన తెలుగువారిలో, అత్యధిక కాలం ఆ పదవి లో ఉన్న రికార్డు టీడీపీ నేత చంద్రబాబు నాయుడు పేరిట ఉన్నది. ఆయన మూడు విడతల్లో మొత్తం 13 ఏళ్ల 247 రోజుల పాటు సీఎంగా ఉన్నారు.
- రాజ్యసభలో తెలంగాణ రాష్ట్ర సమితి పేరు భారత రాష్ట్రసమితిగా మారింది.
- అంతర్జాతీయ స్థాయి న్యాయ సదస్సుకు హైదరాబాద్ ఆతిథ్యమివ్వనున్నది. సెప్టెంబర్ 16, 17న ఈ సదస్సు నిర్వహించనున్నట్టు సుప్రీం కోర్టు బార్ అసోసియేషన్ తెలిపింది.
- ఏపీలో రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులకు ఇప్పటిదాకా అమలుచేస్తున్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్)ను రద్దు చేసి ఆ స్థానంలో గ్యారెంటీ పెన్షన్ స్కీమ్ (జీపీఎస్)-2023 అమలు చేయాలని రాష్ట్ర కేబినెట్ నిర్ణయించింది. దీని ప్రకారం మూల వేతనంలో 50 శాతాన్ని పింఛనుగా చెల్లిస్తారు.
- తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు మెర్క్యూరియల్ రైజ్ ఆఫ్ తెలంగాణ బుక్‌ను ఆవిష్కరించారు.
- తెలుగు భాషా పరిరక్షణ కోసం 'జై తెలుగు' పార్టీని ఏర్పాటు చేసినట్టు కవి, ప్రముఖ సినీ గేయ రచయిత జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు ప్రకటించారు. తెలుగు భాషా, సంస్కృతి కోసం ఈ ప్రత్యేక రాజకీయ వేదికను ఏర్పాటు చేశారు.
- ప్రముఖపుణ్యక్షేత్రం తిరుమల తిరుపతిలో (శేషాచలం అటవీ (ప్రాంతంలో) అరుదైన జీవి నామాల తొండని అటవీశాఖ అధికారులు గుర్తించారు. ఫారెస్ట్ లిజార్డ్‌గా పిలిచే తొండ అలిపిరి సమీపంలో కనిపించింది. నిగనిగలాడే నల్లని శరీరం వెన్నెముక మీద తెల్లని నామం దిద్ది, మధ్యలో ఎర్రని తిరుచూర్ణం పెట్టినట్లు ఫారెస్ట్ లిజార్డ్ ఉంది.

## సంక్షేమ పథకాల పంపిణీలో వాలంటీర్ల కృషి అమోఘం

**మల్లెల రాజేష్ నాయుడు**



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: దేశ చరిత్రలో మన పెన్నడూ లేని సంక్షేమ విప్లవం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సారధ్యంలో సాధ్యమైందని అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి నేడు సంక్షేమ పథకాలు చేరుతున్నాయంటే అందులో వాలంటీర్ల కృషి ఎంతో ఉన్నదని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చిలకలూరిపేట నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్ నాయుడు కొనియాడారు. పట్టణంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో మన రాజేష్‌తో మనవాలంటీర్ల కార్యక్రమం శనివారం జరిగింది. ఈ సందర్భంగా మల్లెల రాజేష్ నాయుడు మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి పాదయాత్రలో ప్రత్యక్షంగా ప్రజల ఇబ్బందులు తెలుసుకుని అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజల సంక్షేమం కోసమే అడుగులు వేశారన్నారు. ఈ క్రమంలోనే సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసి వాలంటీర్లను నియమించి కులం, మతం, ప్రాంతం, రాజకీయాలు చూడకుండా రాష్ట్ర ప్రజలకు ప్రభుత్వ పథకాలను నేరుగా అందిస్తున్నారన్నారు. లంచాలు, వివక్ష లేని విశ్వసనీయ పరిపాలన కోసం ప్రతి 50ఇళ్లకు సేవాభావంతో పౌర సేవలను వలంటీర్ వ్యవస్థ డోర్ డెలివరీ చేస్తోందన్నారు. గత ప్రభుత్వం ప్రతి సేవకూ రేటు కట్టి లంచాలు గుంజి, జన్మభూమి కమిటీలు లాంటి వాటితో పౌర సేవలను భ్రష్టు పట్టించడంతో అటువంటి వ్యవస్థను మార్చాలన్న ఆశయంతో వలంటీర్ వ్యవస్థను తెచ్చినట్లు చెప్పారు. వలంటీర్ అంటేనే స్వచ్ఛంద సేవ. అందుకే సమాజంలో ప్రజలంతా మిమ్మల్ని ఆత్మీయులుగా చూస్తున్నారన్నారు. ఏమైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ బూత్ కన్వీనర్ విడదల వేణుగోపీనాథ్, మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫానీ, వైస్‌చైర్మన్ వలేటి వెంకటేశ్వరరావు, కొలిశెట్టి శ్రీనివాసరావు, కొండవీటి ఆంజనేయులు, మైనారిటీ కార్పొరేషన్ డైరెక్టర్ దరియావలి, వైయస్సార్‌సిపి పట్టణ అధ్యక్షులు పఠాన్ తలహాఖాన్, విడదల కమలేంద్ర, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొప్పురావూరి పటేల్, పొట్టి శ్రీరాములు మాస్టారు, మైనార్టీ సెల్ అధ్యక్షులు బేరింగ్ మౌలాలి, 8వ వార్డు ఇన్చార్జి తాళ్ల అంజిరెడ్డి, కౌన్సిలర్లు అన్నపరెడ్డి శ్రీలక్ష్మి, చెమిటి గంటి పార్వతీదేవి, ఆలపాటి పద్మావతి, వైయస్సార్ సిపి పట్టణ అధ్యక్షురాలు యాదాల సుజాత, సాపా సైదావలి కరిముల్లా, కోటా నాయక్, మునిసిపల్ కోఆప్షన్‌సభ్యులు పోలిశెట్టి మస్తాన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచనైపుణ్యాభివృద్ధి కాంపిటేషన్‌కు దరఖాస్తులు ఆహ్వానం

**జిల్లా కలెక్టర్ శివశంకర్**



నరసరావుపేట మేజర్‌న్యూస్: ప్రపంచవ్యాప్తంగా జరిగే నైపుణ్యాభివృద్ధి కాంపిటీషన్‌కు పల నాడు జిల్లా నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ శివశంకర్ అన్నారు. నాలుగు సంవత్సరాలకు ఒకసారి జరిగే ఈ కాంపిటీషన్లో భారతదేశం ప్రపంచ వ్యాప్తంగా ఇప్పటివరకు ఐదో స్థానంలో ఉందన్నారు. వివిధ రంగాల్లో నైపుణ్యం కలిగిన యువత ప్రపంచ వేదికపై తమ టాలెంట్ ను ప్రదర్శించడానికి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఇప్పటికే దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమైందని, 2024 జనవరి 7వ తేదీలోపు ఆసక్తి కలిగిన నైపుణ్యం గల యువతీ యువకులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. దీనికి సంబంధించి ఏర్పాటుచేసిన ఆన్లైన్ skill universe. Apssdc.in సైట్ లో తమ పేరు నమోదు చేసుకోవాలని తెలిపారు. మొత్తం 34 రకాల నైపుణ్యాల ప్రదర్శనలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో డి ఎస్ డి ఓ సంజీవరావు పాల్గొన్నారు.

# మహిళల పట్ల ఉన్న లింగ వివక్షను అధిగమించాలి

### బేటి బచావో - బేటి పడావో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ శివశంకర్



నరసరావుపేట మేజర్‌న్యూస్: సమాజంలో మహిళల పట్ల ఉన్న లింగ వివక్షను అధిగమించాలని పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్ అన్నారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రిత్వ ఆధ్వర్యంలో భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా ప్రవేశపెట్టిన బేటి బచావో - బేటి పడావో కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించినారు. కలెక్టర్ మాట్లాడుతూ 2024 జనవరి రెండు నుంచి బంగారు తల్లి పేస్ -2 (ఆడపిల్ల పుట్టుక మహోత్సవము) కార్యక్రమము జిల్లా ఐసిడిఎస్, జిల్లా విద్యాశాఖ మరియు జిల్లా వైద్య ఆరోగ్యశాఖల సమిష్టి కృషితో ప్రారంభించబడు తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఐసిడిఎస్, జిల్లా విద్యాశాఖ మరియు జిల్లా వైద్య ఆరోగ్య శాఖల సమిష్టి కృషితో ఈ కార్యక్రమం సమర్థవంతముగా జిల్లాలో అమలు చేయుటకు ప్రణాళిక రూపొందించబడినదన్నారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ పరిధిలోని ఏ ప్రభుత్వ ఆసుపత్రిలో నైనా ఆడ శిశువు జననం సంభవించినట్లయితే దానిని ఒక మహోత్సవముగా సన్మాన కార్యక్రమను నిర్వహించాలన్నారు. ఆడపిల్ల పుట్టుక మహోత్సవము అన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతి మంగళ, శుక్రవారాలలో నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమము ఆసుపత్రి డెవలప్మెంట్ కమిటీ సభ్యుల సమక్షంలో సంబంధిత ఆడ శిశువుయొక్క తల్లిదండ్రులు, బంధుమిత్రులతోపాటు సంబంధిత వైద్యాధికారులు, ఆశాలు, ఇతర సిబ్బందితోపాటుగా బంగారు తల్లి ఫ్లెక్సీ తో చిన్నపాటి కేక్ కటింగ్ సంబరాన్ని జరుపుకుంటారు. ఈ కార్యక్రమంలో ఆడపిల్ల యొక్క ప్రాముఖ్యత, లింగ వివక్షత పై మనకు ఉన్నటువంటి అపోహలు తొలగించుట, ఆడపిల్లల సంరక్షణకు అందుబాటులో ఉన్నటువంటి అన్ని రకాల సదుపాయాలను మరియు వివిధ ప్రభుత్వ శాఖలలో ఆడపిల్లల సంరక్షణ కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ పథకాల గురించి వారి తల్లిదండ్రులకు వివరించి ఆ బిడ్డను సంపూర్ణ ఆరోగ్యంతో పాటుగా విద్యా బోధనలు నేర్పించుటకు మేము సైతం మీకు తోడుగా ఉన్నాము అనే భరోసాన్ని కల్పిస్తారని అన్నారు . తదుపరి ఈ సంబరాన్ని ఒక ఫోటోతో ముగిస్తారన్నారు. ఈ బిడ్డను ప్రభుత్వం ప్రవేశపెట్టిన తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ 102 వాహనం ద్వారా వారి గ్రామంలోని స్వగృహానికి చేరుస్తారన్నారు. ఆడపిల్ల ఇంటి వద్ద ఆ గ్రామ పెద్దల సమక్షంలో ఎం ఎల్ హెచ్ పి, ఏఎన్ఎం , ఆశా కార్యకర్త, అంగనవాడి సిబ్బంది మరియు వాలంటరీల సమక్షంలో ఆ బిడ్డకు స్వాగతం పలుకుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో జరుపుకున్న సంబరాలలో తీసిన ఫోటోను వారికి అందజేస్తారన్నారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం ఆడపిల్ల జననం తల్లిదండ్రులకు భారం కాదు, ఆడపిల్ల బంగారు భవిష్యత్తు కోసం మేము సైతం మీకు తోడుగా ఉన్నాము అనే భరోసా ని వారికి కల్పిస్తారన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి రవి, పిడి ఐసిడిఎస్ అరుణ మరియు జిల్లా విద్యాశాఖ అధికారి శ్యామల, తదితరులు పాల్గొన్నారు.

## వాలంటీర్లు, గృహసారధుల ఆత్మీయ సమావేశం



వినుకొండ మేజర్‌న్యూస్: పట్టణంలోని కారంపూడి రోడ్ లో గల బ్రహ్మనాయుడు కళ్యాణ మండపం నందు వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు ఆధ్వర్యంలో నేడు వినుకొండ నియోజకవర్గస్థాయి వాలంటీర్లు, గృహసారధుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ముందుగా వినుకొండ పట్టణంలోని అన్ని సచివాలయాల వాలంటీర్లు, గృహసారధులు గ్రామ సచివాలయ కన్వీనర్‌తో ఆత్మీయసమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ వాలంటీర్లకు, గృహసారధులు, సచివాలయం కన్వీనర్లకు ముందుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వాలంటీర్ల చేసే సేవా కార్యక్రమాలు అనేకమని, కరోన సమయంలో వారు చేసిన సేవలు వర్ణనాతీతం అని అన్నారు. అలాగే వారు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిలాగా వాలంటీర్లు వ్యవహరిస్తున్న తీరు పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఇలాగే రానున్న రోజుల్లో కూడా ప్రభుత్వం అందజేసే పథకాలు ప్రజలకు ఇంకా చేరువ చేసేందుకు ప్రయత్నం చేయాలని సూచించారు. అలాగే ప్రభుత్వ కార్యక్రమం అయిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో నాకు ఎంతో సహకరించి, త్వరితగతిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం వినుకొండ నియోజకవర్గంలో పూర్తి చేసేందుకు మీ సహకారం అందించినందుకు ధన్యవాదములు తెలియజేశారు.

అలాగే వాలంటీర్లకు ఇద్దరు గృహ సారథులుగా నియమించి, ప్రభుత్వ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు ప్రభుత్వం వేసిన మరో ముందడుగే గృహ సారథులని అన్నారు. గృహ సారథులు కూడా ప్రభుత్వం పట్ల, పార్టీ పట్ల ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. రానున్న రోజుల్లో రాజకీయ అభివృద్ధికి ఈ గృహ సారథులకే ప్రాధాన్యత కల్పిస్తామని తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గస్థాయి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన ఫ్యాషన్ షో

వినుకొండ మేజర్ న్యూస్: గీతాంజలి స్కూల్స్ నందు ఏర్పాటు చేసిన ఫ్యాషన్ షో చూపరులను విశేషంగా అల్లరించింది. ఈసందర్భంగా గీతాంజలి విద్యా సంస్థల డైరెక్టర్ యేండ్లూరి శేషగిరి రావు మాట్లాడుతూ చిన్నారులు వివిధ ప్రదేశాల వస్త్ర ధారణలు తెలుసుకోవాలి అనే సదుద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. అలాగే చిన్నారులు శుభ్రమైన దుస్తులు ధరిస్తే వారు ఎంత చక్కగా మరియు అందంగా కనబడుతారో ఈ ఫాషన్ షో ద్వారా వారికి వివరించారు. చిన్నారులు రాంప్‌పై క్యాట్ వాక్ చేస్తూ మ్యూజిక్ నకు అనుగుణంగా స్టెప్స్ వేస్తూ చేసిన ప్రదర్శనలు వచ్చిన వారిని కట్టిపడేసాయి. కార్యక్రమం ఆద్యంతం చిన్నారులు ఉత్సాహంగా గడిపారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ తెళ్ళ కృష్ణవేణి, కరెస్పాండెంట్ యేండ్లూరి లక్ష్మణ కిషోర్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## అంగన్వాడీల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి: జనసేన



మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్: అంగన్వాడీ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని జనసేన నాయకులు అన్నారు. మాచర్ల పట్టణంలో దీక్ష చేస్తున్న అంగన్వాడీలను జనసేన నాయకులు కలిసి తమ సంఘీభావాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా జనసేన ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి పులి హరి మాట్లాడుతూ అంగన్వాడీలు నిరవధిక దీక్ష మొదలు పెట్టి 19రోజులు అవుతుందని అయినా కూడా ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదని తెలిపారు. ఆ నాడు జగన్మోహన్ రెడ్డి మాట తప్పం మడమ తిప్పం అని అంగనవాడి టీచర్లను ఆయాలను మోసం చేశారని అన్నారు. రానున్నది జనసేన తెలుగుదేశం ప్రభుత్వమేనని తమ ప్రభుత్వం రాగానే వారి సమస్యల్ని పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బుసా రామాంజనేయులు - మాచర్ల నియోజకవర్గ సమన్వయకర్త, గుండెబోయిన సాంబశివరావు - జనసేన పార్టీ మాచర్ల మండలం అధ్యక్షులు,తోటకూర శ్రీనివాసరావు దుర్గి మండల అధ్యక్షులు,గంధం మల్లయ్య వెల్దుర్తి మండల అధ్యక్షులు,కేసనపల్లి కృష్ణబాబు కారంపూడి మండల అధ్యక్షులు, కొప్పుల వెంకటరమణ మాచర్ల మండలం వీర మహిళా విభాగం అధ్యక్షురాలు రుద్రాల రవి దుర్గి గ్రామ అధ్యక్షులు శ్రీకాంత్, లక్ష్మణ్, సైదా వలి, ఏడుకొండలు, కొత్త రామ లక్ష్మయ్య తదితరులు ఉన్నారు.